కరీంనగర్ వార్త
బుధవారం 18, జనవరి 2023 16 పేజీలు

## కాళేశ్వరం ఎత్తిపోతల ప్యాకేజీ-9 పనుల్లో వేగం పెంచాలి



టన్నెల్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2లో...

## కొలిక్కిరాని విద్యుత్ స్క్రాప్ స్కాం

# పంచాయితీ




**కోట్లలో స్కాం... రికవరీ అంతంత మాత్రమేనా...?**
**పోలీస్ స్టేషన్‌లో కాంట్రాక్టర్ల ఫిర్యాదు వెంటనే కాంప్రమైజ్**
**కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కయ్యారా..?**
**నామమాత్రంగా ఉన్నతాధికారుల విచారణ**
**విద్యుత్ శాఖ సిజిఎం రెండు సార్లు పర్యటన**
**త్వరలో పూర్తి విచారణకై సిఎండి రాక..!**

2 లో..






**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్ ఎన్‌పిడిసిఎల్ (విద్యుత్ శాఖ) అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా 16 కోట్ల విద్యుత్ స్క్రాప్ స్కాం నిలుస్తుంది. కోట్లలో స్కాం జరిగి ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినప్పటికి చర్యలు తీసుకోవడంలో మాత్రం ప్రభుత్వం,ఆ శాఖల ఉన్నతాధికారులు ఆలసత్వంగా వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది. అయినప్పటికి ఇవేమి మాకు కన్పించవు, వినిపించవు అన్నట్లుగా విచారణ సైతం నామమాత్రంగా కొనసాగుతున్నట్లు స్పష్టమవుతుంది. టిఎస్ఎన్‌పిడిసిఎల్ సిజిఎం ఈ విషయంపై విచారణ జరిపేందుకు, నిజాలు నిగ్గు తెల్చేందుకు రెండు సార్లు కరీంనగర్ వచ్చినప్పటికి ప్రయోజనం ఏమి కనిపించడం లేదు.ఓవైపు మున్సిపల్, మరోవైపు ఎన్‌పిడిసిఎల్ (విద్యుత్ శాఖ) అధికారుల నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నప్పటికి ప్రభుత్వం సైతం పూర్తి స్థాయిలో విచారణ జరపకపోవడంతో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొంత మంది అధికారులకు, రాజకీయ నాయకుల అండదండలు మెండుగా ఉండడంతోనే అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడం లేదనే విమర్శనలు వెల్లువెత్తున్నాయి.

## సింగరేణిపై మల్టీ నేషనల్ కంపెనీల కన్ను



2లో...

**బలపరుస్తున్న నవీన్ జిందాల్ పర్యటన**
**ఆందోళన చెందుతున్న కార్మిక సంఘాలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థపై మల్టీ నేషనల్ కంపెనీల కన్ను పడుతుంది.

### వయోవృద్ధుల సంక్షేమ చట్టాలపై

## అవగాహన కలిగి ఉండాలి

- ఆస్థి హక్కుతో పాటు తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే
- కలెక్టర్ ఆర్‌వి కర్ణన్

2వ పేజీలో...



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** వయోవృద్ధుల సంక్షేమ, సంరక్షణ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో స్త్రీ, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో తల్లిదండ్రులు వయోవృద్ధుల సంక్షేమం, సంరక్షణ చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... వివిధ శాఖలు, విభాగాలలో సుదీర్ఘ సేవలను అందించి పదవీ విరమణ పొందిన తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల ప్రాథమిక అవసరాలు తీరుస్తూ వారికి మానసికంగా, శారీరకంగా భద్రత కల్పించడానికి పాటుపడాలని సూచించారు.

### కేసు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్

# ఉండాలి



జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

2లో...

**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

# కొలిక్కిరాని విద్యుత్ స్క్రాప్ స్కాం పంచాయితీ

మొదటి పేజీ తరువాయి...

కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా నగర మున్సిపల్ అధికారులు తొలగించిన విద్యుత్ స్క్రాప్‌ను,ఎన్‌పిడిసిఎల్ స్టోర్‌కు ఇప్పటి వరకు అప్పగించలేదు."వార్త దినపత్రిక"లో వచ్చిన వరుస కథనాలతో బెంబేలెత్తిన అధికారులు మున్సిపల్ నుంచి విద్యుత్ స్క్రాప్ రికవరి చేసుకోకుండా కాంట్రాక్టర్ల గోదాముల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు.అసలు విద్యుత్ శాఖకు,కాంట్రాక్టర్లు స్క్రాప్ తొలగించి ఇవ్వాలనే ఎటువంటి ఒప్పందాలు లేకపోయినప్పటికి,వారి గోదాముల్లోకి చొరబడి దొరికిన స్క్రాప్ మాదే అంటూ,జిల్లా ఎన్‌పిడిసిఎల్ స్టోర్‌కు స్క్రాప్‌ను విద్యుత్ శాఖ అధికారులు తరలిస్తున్నారు.దీంతో కాంట్రాక్టర్లు కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో విద్యుత్ శాఖ అధికారులపై ఫిర్యాదు చేశారు.మరుసటి రోజు కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకురావడం, ప్రజాప్రతినిధుల రంగ ప్రవేశంతో సీన్ మారింది. కాంట్రాక్టర్లు చేసేదేమిలేక వెంటనే ఫిర్యాదును ఉపసంహరించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజాప్రతినిధుల ఒత్తిడి, కొంత మంది అవినీతి అధికారులకు ప్రజాప్రతినిధులు వత్తాసు పలుకుతుండడంతో మొత్తం స్క్రాప్ రికవరి అవ్వడం అసాధ్యమనే విషయం తేటతెల్లం అవుతుంది.

**అసలు 16 కోట్ల స్క్రాప్ ఉన్నట్టా... లేనట్టా...?**

నగరంలోని స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా తొలగించిన రూ. 16 కోట్ల విలువ చేసే స్క్రాప్ నాలుగు సంవత్సరాలుగా జిల్లా విద్యుత్ స్టోర్‌కు తరలించలేదు.నిబంధనల మేరకు తొలగించిన స్క్రాప్ ఉంటే మున్సిపల్‌లో ఉండాలి,లేదంటే జిల్లా విద్యుత్ స్టోర్‌లో ఉండాలి.కానీ,ఆ రెండు చోట్లలో ఎక్కడా విద్యుత్ స్క్రాప్ కనిపించడం లేదు.అసలు రూ. 16 కోట్ల విలువైన స్క్రాప్ ఉన్నట్టా...లేనట్టా అనే చర్చ జిల్లాలో జోరుగా కొనసాగుతుంది.తొలగించిన స్క్రాప్‌ను మున్సిపల్ అధికారులు జిల్లా విద్యుత్ స్టోర్‌కు తరలించాల్సి ఉండగా వారు ఆ విషయంలో నిర్లక్ష్యం వహించడం,ఇటు విద్యుత్ శాఖ అధికారులు సైతం ఆ స్క్రాప్ విషయాన్ని పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ ఖజానాకు గండి పడింది.స్క్రాప్ స్కాం విషయాన్ని పూర్తి వివరాలతో వార్త దినపత్రిక వెలుగులోకి తీసుకువచ్చినప్పటికి ఆ స్క్రాప్‌ను రికవరి చేయడంలో అధికారులు మాత్రం నేటికి అలసత్వంతో వ్యవహరిస్తుండడంఏంటనే ప్రశ్నలు సైతం ఉద్భవిస్తున్నాయి.ఈ స్కాంలో అటూ మున్సిపల్,ఇటూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల హస్తం ఉండడంతోనే విచారణ అంతంతా మాత్రంగా



సాగుతుందనే వాదనలు సైతం విన్పిస్తున్నాయి.

**స్క్రాప్ రికవరి చేస్తున్నామని ఓ ప్రెస్ నోట్ విడుదల:** విద్యుత్ స్క్రాప్‌ను తొలగించి యేండ్లు గడుస్తుండగా దొంగలు పడ్డా ఆరు నెలలకు కుక్కలు మొరిగిన చందంగా విద్యుత్ శాఖ అధికారుల వ్యవహార శైలి కన్పిస్తుంది.స్క్రాప్ తొలగించి సుమారు నాలుగు సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు ఆ స్క్రాప్ ఎక్కడా ఉంది,ఎంత తొలగించారు,ఎవరు తొలగించారు,తొలగించిన స్క్రాప్ ఎక్కడా ఉందో కూడా పట్టించుకొని విద్యుత్ శాఖ అధికారులు,ఇప్పుడు స్క్రాప్ రికవరి చేస్తున్నామంటూ ఈ మధ్య కాలంలో ఒక ప్రెస్‌నోట్ విడుదల చేయడం హాస్యాస్పదంగా ఉందనే చర్చ జిల్లాలో కొనసాగుతోంది.అసలు స్క్రాప్ మొత్తం రికవరి చేస్తారా...లేక తూతూ మంత్రంగా విచారణ చేపట్టి నాలుగు రోజులు గడిచాక షరా మామూలే అన్నట్లుగా ముగించేస్తారా...? ఇలా స్క్రాప్ ఉద్దాంతంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కానీ ఆ రెండు శాఖల ఉన్నతాధికారుల్లో మాత్రం ఏటువంటి చలనం లేకపోవడం గమనార్హం.వారు ఏం చేసిన కరెక్ట్, పైగా రాజకీయ నాయకుల అండదండలు ఉంటే మమల్ని కదిపే వారు ఎవరు ఉన్నారులే అనే ధీమాతోనే ఈ దుస్సాహసానికి ఒడికట్టినట్లు వార్తలు విన్పిస్తున్నాయి.ఈ స్క్రాప్ విషయంపై సిరియస్‌గా ఉన్న టిఎస్ఎన్‌పిడిసిఎల్ సిఎండి త్వరలో విచారణ చేపట్టేందుకు జిల్లాకు రానున్నట్లు సమాచారం.స్క్రాప్ లెక్కలు పూర్తి స్థాయిలో నిగ్గు తేల్చి,బాధ్యులపై చర్యలు తీసుకొని స్క్రాప్ రికవరి చేస్తారా..విచారణ పేరుతో కాలం వెల్లబుచ్చి చేతులు దులుపుకుంటారా...? ఇక వేచి చూడాల్సిందే మరి.

# వయోవృద్ధుల సంక్షేమ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మొదటి పేజీ తరువాయి...



ఆ దిశగా జిల్లా, మండల, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులకు ఎంత మంది పిల్లలు ఉన్న వారి ఆస్తితో పాటు వారి సంక్షణ భాధ్యత సైతం తీసుకోవాలన్నారు. పోషించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పక్షంలో రెవెన్యూ కోర్టును ఆశ్రయించినట్లైతే ఆర్డీవో, జిల్లా కలెక్టర్ ద్వారా కేసులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. వయోవృద్ధుల సంరక్షణ వారి పిల్లలతో పాటు జిల్లా యంత్రాంగం భాధ్యత కూడా అని అన్నారు. వయోవృద్ధుల సంరక్షణ కొరకు రూపొందించిన చట్టాలను గురించి సీనియర్ సిటిజన్స్ తెలుసుకోవాలని తెలిపారు. గతంలో ఖమ్మం, మంచిర్యాల జిల్లాలో పని చేసినప్పుడు వయోవృద్ధుల సంక్షేమ కోసం డే కేర్ సెంటర్లను ప్రారంభించడం జరిగిందని, కరీంనగర్ జిల్లాలో ఏదైనా పాత భవనాన్ని తన దృష్టికి తీసుకువచ్చినట్లైతే రెండు నెలలలో ఆ భవనాన్ని పునరుద్ధరించి అందులో టీవి, పుస్తకాలు, పేపర్లు, చెస్, క్యారం వంటి ఆట వస్తువులతో పాటు డాక్టర్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించేలా డే కేర్ సెంటర్‌ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రిటైర్‌మెంట్ తర్వాత ఒంటరిగా కాకుండా మీ దగ్గరిలో ఉన్న మరికొంత మంది సీనియర్ సిటిజన్స్‌తో కలిసి ఆనందంగా కలిసి ఉండాలని తద్వారా స్నేహభావాన్ని పెంపొందించుకోవడంతో పాటు ఉల్లాసంగా, ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో హరిసింగ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జువేరియా, జిల్లా సంక్షేమ అధికారి సబిత, లీగల్ అధికారి ఐలయ్య, సిసిఆర్పి ఇన్స్‌పెక్టర్ వెంకట నర్సయ్య, రాష్ట్ర సీనియర్ సిటిజన్ కౌన్సిల్ మెంబర్ పుప్పిడి మోహన్‌రెడ్డి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సుముద్రాల జనార్దన్‌రావు, రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ చైర్మన్ హరిప్రసాద్, మోసం అంజయ్య, రాధమ్మ, కేశవరెడ్డి, తోట లక్ష్మణరావు, ఐలయ్య, పుష్పలత, రిటైర్డ్ ఉద్యోగులు, పలువురు సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

# కేసు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

మంగళవారం రోజున జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులతో పెండింగ్ కేసులు, గ్రేవ్, క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్, ఎస్సీ ఎస్టీ కేసుల పురోగతిపై, ఫంక్షనల్ వర్టికల్స్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులలో త్వరగా పరిశోధన పూరితనచేసి చార్జిషీట్ దాఖలు చేయాలని పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్‌ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు ఛేదించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సీసీ నెంబర్ల గురించి తరుచూ మెజిస్ట్రేట్‌లను మరియు కోర్టు అధికారులను కలిసి ప్రతిరోజు మానిటర్ చేసి సీసీ నెంబర్లు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ కేసులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఫోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రాసిక్యూషన్లలో భాగంగా కోర్టు వారు జారీ చేసిన నాన్ బెయిలెబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు, సిబ్బంది కృషిచేయాలన్నారు. జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడాలని, నంబరు ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్లు వేయడం, ర్యాష్ డ్రైవింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్ తీసేసి సౌండ్ పొల్యూషన్ వంటివి చేయడం చట్టరీత్యా



నేరమన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో జనవరి 19న న ప్రారంభమయ్యే కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన భద్రత కల్పించాలని వచ్చేవారిని క్యూలైన్ ఉండేవిధంగా చూడాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ చేపట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఫంక్షనల్ వర్టికల్స్‌ను పటిష్టంగా అమలు పరుస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన 18 మందికి అధికారులకు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు విశ్వప్రసాద్, నాగేంద్రచారి, డిసిఆర్బి డీఎస్పీ బాలకృష్ణ, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, మొగిలి, వెంకటేష్, భన్సీలాల్, కిరణ్, మధుకర్, ఆర్ఐలు కుమారస్వామి యాదగిరి, ఎస్ఐలు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిపై మల్టీ నేషనల్ కంపెనీల కన్ను

మొదటి పేజీ తరువాయి...

ఇప్పటి వరకు అదాని, అంబానీ లాంటి వారే ఉన్నారనుకున్న కార్మిక సంఘాల నాయకులకు మరో అంతర్జాతీయ స్థాయి మల్టీ నేషనల్ స్థాయి పారిశ్రామిక వేత్త నవీన్ జిందాల్ సోమవారం రామగుండంలో సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు గనులను పరిశీలించడం ఒక చర్చనీయాంశంగా మారింది. నవీన్ జిందాల్ సోమవారం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి వచ్చి ఈ ప్రాంతంలోని ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహిస్తున్న బొగ్గు గనులను స్వయంగా పర్యటించి పర్యవేక్షణ చేయడం ఇక్కడి కార్మిక సంఘాల నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సింగరేణి సంస్థ పరిధిలోని నాలుగు బొగ్గు బ్లాక్‌లను బహిరంగ వేలం వేసే జాబితాలో చేర్చడం ఇప్పటికే ఈ ప్రాంతంలో అలజడి రేపింది. సింగరేణి సంస్థకు చెందిన ఏ విధమైన బొగ్గు గనులను ప్రైవేట్ పరం చేయడాన్ని సహించేది లేదని జాతీయ కార్మిక సంఘాలు, గుర్తింపు సంఘం అయిన టిబిజికెఎస్ లాంటి అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా సమ్మె చేశారు. 72గంటల పాటు జరిగిన ఈ మూడు రోజుల సమ్మె విజయవంతంగా జరిగింది. అయినప్పటికీ కార్మికుల నిరసనలు పెడచెవిన పెట్టిన కేంద్ర ప్రభుత ం సింగరేణి సంస్థకు చెందిన నూతన బొగ్గు బ్లాక్‌లలో ఇప్పటికే ఒక బొగ్గు బ్లాక్ బహిరంగ వేలం నిర్వహించారు. ఇంకా ఈ ప్రక్రియ కొనసాగుతుంది. దేశంలో కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రక్రియ కొనసాగుతున్న దరిమిలా ఇక్కడ ఇనాడు స్టీల్ పరిశ్రమ అధినేత ఇక్కడ సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలించడం కార్మిక సంఘాల నాయకులలో ప్రధాన చర్చ జరుగుతుంది.

**సింగరేణి సంస్థను ప్రైవేట్ సంస్థలకు ఇస్తే అడ్డుకుంటాం**

**- సింగరేణి గుర్తింపు సంఘ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి**



సింగరేణి కాలరీస్ సంస్థ పరిధిలో ఏ ఒక్క బొగ్గు బ్లాక్‌ను ఇతర సంస్థలకు బహిరంగ వేలం ద్వారా ఇస్తే చూస్తూ ఊరుకోము. సింగరేణి సంస్థ సుదీర్ఘ అనుభవం కలిగి ఉందని, గత 25 సంవత్సరాలుగా ప్రతీ ఏటా ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి వేల కోట్ల రూపాయల లాభాలు ఆర్జిస్తుంది. అలాంటి అన్ని రకాల అర్హతలు కలిగిన సింగరేణి సంస్థ బొగ్గు గనులు బహిరంగ వేలం వేస్తూ చూసుకోము.

**కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది**

**- సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్-హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్**

సింగరేణి కాలరీస్ సంస్థ లాంటి సంస్థలను ప్రైవేట్ బొగ్గు ఉత్పాదక సంస్థలకు అప్పగిస్తే చూస్తూ ఊరుకోము.



లాభాల బాటలో రెండున్నర దశాబ్దాల కాలంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందుతున్న సింగరేణి సంస్థకు చెందిన నూతన బొగ్గు గనులు బహిరంగ వేలంకు సాహసం చేస్తే కార్మిక వర్గం సహించదు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా సింగరేణి సంస్థ ప్రైవేట్ విషయంలో వైఖరి మార్చుకోవాలి.

# కాళేశ్వరం ఎత్తిపోతల ప్యాకేజీ-9 పనుల్లో వేగం పెంచాలి

మొదటి పేజీ తరువాయి...

**- టన్నెల్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎత్తిపోతల పనుల్లో భాగంగా నిర్మిస్తున్న మల్కపేట ప్యాకేజీ-9 టన్నెల్ సర్జ్‌పూల్ పంప్‌హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి, తర్వతగతిన పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కోనరావుపేట మండలం మల్కపేట ప్యాకేజీ-9 టన్నెల్ పనులను,సర్జ్‌పూల్ పంప్‌హౌస్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్యాకేజీ పనులను సాధ్యమైనంత వరకు త్వరగా పూర్తి చేసేలా చూడాలని



సంబంధిత అధికారులను,కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ప్రతి రోజు 24 గంటల పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడైనా సీపేజీ సమస్యలు ఉంటే గుర్తించాలన్నారు. కంట్రోల్ రూం నుంచి సబ్ స్టేషన్ అనుసంధాన పనులను పూర్తి చేయాలని సూచించారు. అలాగే పంపులకు వైరింగ్ కనెక్షన్ పనులను పూర్తి చేయాలన్నారు. అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి పనుల్లో వేగం పెంచాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే వెంటనే తమకు తెలపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయన వెంట ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు, ఎస్ఈ సుధాకర్‌రెడ్డి, డీఆర్‌వో శ్రీనివాస్‌రావు, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ నరేందర్, ఇంజనీర్ అధికారులు, కాంట్రాక్టర్లు ఉన్నారు.

# గడువు తీరిన శీతలపానీయాల అమ్మకం

**- పెరిగిపోయిన కల్తీ వస్తువుల అమ్మకం - పైపైనే అధికారుల తనిఖీలంటున్న ప్రజలు**



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలోని పలు దుకాణాలలో గడువు తీరిన శీతల పానీయాలను విచ్చలవిడిగా అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని తనిఖీలు నిర్వహించాల్సిన సంబంధిత అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడంతోనే వ్యాపారులు గడువు తీరిన వస్తువులు, కల్తీ వస్తువుల అమ్మకాలు జోరుగా జరుపుతున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఓ గ్రామంలోని దుకాణంలో శీతలపానీయం కొనగా ఈ నెల మొదటి వారంలోనే గడువు తీరిన శీతలపానీయాన్ని ఇవ్వగా అది గుర్తించిన విక్రయదారుడు ఆ దుకాణదారుడికి తిరిగి ఇచ్చేసి శీతలపానీయం కోసం మండల కేంద్రంలోని ప్రముఖ వ్యాపార దుకాణం నుండి తెప్పించుకోగా అక్కడ నుండి కూడా ఒక్క రోజుతో గడువు తీరిపోయే పానీయాన్ని అంటగట్టడంతో విక్రయదారులు అవాక్కయ్యారు. ఫుడ్ ఇన్స్‌పెక్టర్ తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తున్నారని వారు తనిఖీలకు వస్తున్న సమాచారం వ్యాపారులకు ముందే తెలియడంతో అధికారులు తనిఖీలకు వచ్చినపుడు షాపులు బంద్ చేస్తున్నారని ఆరోపించారు. పండగ సందర్భంగా నిత్యావసర వస్తువుల్లో విపరీతమైన కల్తీ అమ్మకాలు జరిగినా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ధనార్జనే ధ్యేయంగా కొందరు వ్యాపారులు ప్రజలు ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని గడువు దగ్గరపడుతున్న వస్తువులను వన్ ప్లస్ వన్ ఆఫర్లతో చిరు వ్యాపారులకు అంటగట్టగా వారు లాభాల కోసం వాటిని ప్రజలకు విక్రయిస్తున్నారని, గతంలోనూ ఇలాంటి సంఘటనలు అనేకం జరిగాయని ఆరోపిస్తూ అధికారులు తీరుపై వ్యాపారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి కాలం చెల్లిన వస్తువుల, కల్తీ వస్తువుల విక్రయాలు జరిపే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కంటి వెలుగుపై మండలంలో నేడు ట్రయల్ రన్

**పాలకుర్తి, ప్రభాతవార్త.** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం నేడు మండలంలో ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా బుధవారం అధికారులు ట్రయల్ రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. గురువారం నుంచి నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పిహెచ్‌సిల వారీగా కంటి వెలుగు కార్యక్రమం జరుగనుంది. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కంటి వెలుగుకు సంబంధించినటువంటి కంటి పరీక్షలు నిర్వహించే యంత్రంతోపాటు జనాలకు పంచే కళ్ల అద్దాలు మండలంలోని బసంతనగర్, పుట్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేరుకున్నాయి. అలాగే ఆహ్వాన పత్రాలు, నమోదు రిజిస్టర్లు అన్నింటిని కూడా మంగళవారం ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తమ తమ కేంద్రాల పరిధిలో గ్రామస్తులకు పంచేందుకు తీసుకున్నారు. ఇప్పటికే మండలానికి చెందిన ప్రజాప్రతినిధులకు, ఇతరులకు అధికారులు ఆహ్వాన పత్రాలు అందజేశారు. ప్రతీ రోజూ గ్రామాల్లో 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేయనున్నారు. కంటి పరీక్షలకు వచ్చే జనాలకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా కుర్చునేందుకు కుర్చీలు, మంచినీరు, శామియానాల వంటి సౌకర్యాలను అధికారులు పూర్తి చేశారు. బుధవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మండలంలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించే అవకాశముంది.

## త్వరలో కార్యాలయాలకు స్థలాల ఎంపిక

**పాలకుర్తి, ప్రభాతవార్త.** పాలకుర్తి మండలంలో తహశీల్దార్ కార్యాలయంతోపాటు ఎంపిడిఓ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాల ఎంపిక జరుగనుంది. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. గత రెండు రోజుల క్రితం ఆయన మండలానికి వచ్చిన సందర్భంలో పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తీసుకుపోయారు. మండలం ఏర్పడినప్పటి నుంచి పక్కా భవనాలు లేకపోవడం కొంత ఇబ్బందికరంగా ఉందని, కాబట్టి విషయంలో కలుగజేసి పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించి తగిన స్థలాలను పలువురు ప్రజాప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకుపోయారు. పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్, బసంతనగర్, పాలకుర్తి మధ్యలో శ్మశాన వాటిక సమీపంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేస్తే సముచితంగా ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. అలాగే మరికొంత మంది ఈసాలతక్కళ్లపల్లి సమ్మక్క గద్దెల వద్ద అవకాశం ఉంటే ఏర్పాటు చేయాలని సూచించారు. మరికొంత మంది ధర్మారం క్రాస్ రోడ్డు వద్ద కానీ, టోల్ గేట్ సమీపంలో గానీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో పేర్కొన్నారు. అన్ని గ్రామాల ప్రజలకే కాకుండా అధికారులకు కూడా అనుకూలంగా ఉండే ప్రదేశాలను ఎంపిక చేసి పక్కా భవనాలను నిర్మించినట్లయితే అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని మరికొంత మంది ఎమ్మెల్యే చందర్ దృష్టికి తీసుకు పోయారు. దీంతో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మండలానికి చెందిన వైస్ ఎంపిపి ఎర్రం స్వామికి స్థలాల ఎంపిక విషయంలో కసరత్తు చేయాలని సూచించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన దాసరి గంగయ్య అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్.వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు,గొల్లపల్లి గ్రామ సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ కాసారపు అరవింద్‌గౌడ్,సర్పంచ్ సత్యనారాయణగౌడ్,ఉప సర్పంచ్ వెంకటేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందుకూరి శ్రీనివాస్,ప్రవీణ్‌గౌడ్,శ్రీకాంత్,మహేష్,శేఖర్ ఉన్నారు.

## కేజీ సబ్సిడీ బియ్యం తగ్గింపు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

**ఏఐఏడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షుడు రాయకంటి శ్రీనివాస్**

**మానకొండూర్, ప్రభాతవార్త :** కేజీ రేషన్ బియ్యం తగ్గింపు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనకకు తీసుకోవాలని ఏఐఏడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల తహసీల్దార్ లక్ష్మారెడ్డికి రాయికంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 95లక్షల ఆహార భద్రతపై నిరుపేద కుటుంబాలకు భారం పడుతుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కేజీ సబ్సిడీ బియ్యాన్ని కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. మీసేవ వెబ్‌సైట్‌లో కొత్త రేషన్ కార్డు తీసుకోకుండా బ్లాక్ చేయడం వల్ల అనేకమంది అర్హులైన లబ్ధిదారులు నష్టపోతున్నారని తెలిపారు. ఆన్‌లైన్లో నూతన రేషన్ కార్డులు నమోదు కోసం వెబ్‌సైట్ ఓపెన్ చేసి ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, రాఘవరెడ్డి, శివ ఉన్నారు.

## బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బాస నాగేందర్

**సారంగాపూర్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం బిసి సంక్షేమ సంఘ నాయకుల సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశంలో జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామస్తుడైన మున్నూరుకాపు కులస్తుడు బాస నాగేందర్ బిసి సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములైనందుకుగాను బిసి సంక్షేమ సంఘం సారంగాపూర్ మండల అధ్యక్షుడిగా బాస నాగేందర్‌ను నియమించారు.బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సీపతి రమేష్ సూచనల మేరకు బాస నాగేందర్‌ను నియమించారు.వీరి నియామకం 17వ తేది నుండి అమలులోకి వస్తుందని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దీటి వెంకటేష్ తెలియజేశారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

**- సెస్ డైరెక్టర్ పొన్నాల**




**చందుర్తి, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు అన్నారు. చందుర్తి సెస్ డైరెక్టర్‌గా ఇటీవల గెలుపొందిన పొన్నాల శ్రీనివాసరావును చందుర్తి మండల ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ చందుర్తి మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో మండలంలోని అన్ని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. అలాగే సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌ను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై మోతె రాములు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మట్కం దేవయ్య, పిట్టల బాబు, తిరుపతి, రేగుల శంకర్, గామ ప్రభాకర్, గామ రాజు, మల్లేశం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మానాల మర్రిమడ్ల రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండలం మానాల గ్రామం నుండి కోనరావుపేట మండలం మర్రిమడ్లను కలుపుతూ రోడ్డు నిర్మాణం 8.5 కోట్ల ప్రభుత్వ నిధులు మంజూరైనట్లు రుద్రంగి ఎంపిపి గంగం స్వరూప రాణి మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, వైస్ ఎంపీపీ పీసరి చిన్న భూమయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్అండ్‌బి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో ఇట్టి రోడ్డుకు గతంలోనే 9 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఇప్పుడు కొత్తగా మరో 8.5 కోట్లతో కలిపి మొత్తం 17 కోట్ల 50 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు. రోడ్డు బాగుంటేనే రవాణా సౌకర్యం బాగుంటుందని, రవాణా ఉంటేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తామని వారు చెప్పారు. నిధుల మంజూరుకు సహకరించిన మంత్రి ప్రశాంత్‌రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గొర్రె పిల్లలపై కుక్కల దాడి



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని జిల్లెళ్ల గ్రామంలో కుక్కలు మరోసారి దొడ్డిలో ఉన్న గొర్రె పిల్లలపై దాడి చేసి చంపాయి. ఈ కుక్కల దాడిలో మేడుదుల కొమురయ్యకు చెందిన ఆరు గొర్రె పిల్లలు చనిపోయాయి. మధ్యాహ్నం పూట దొడ్డిలో ఉన్న గొర్రె పిల్లలపై కుక్కలు దాడిచేసి చంపినట్లు సమాచారం. కుక్కల దాడిలో గొర్రెపిల్లలను కోల్పోయిన గొర్ల కాపరి కొమురయ్యను ప్రభుత్వం తరపున ఆదుకునేలా చొరవ తీసుకుంటామని స్థానిక సర్పంచ్ మాట్ల మధు తెలిపారు.

# సీనియర్ సిటిజన్లు సమాజ మార్గదర్శకులు

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
సీనియర్ సిటిజన్స్ సమాజ మార్గదర్శకులని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన పుస్తకాలు,పిలుపు మాస పత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వయో వృద్ధుల సంరక్షణ చట్టాన్ని పట్టించుకోకుండా ఉంటే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ పకడ్బందీ చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.ఇటీవల సీనియర్ సిటిజన్స్‌కు భరోసా కల్పించేందుకు సంరక్షణ చట్టం 2007,నియమావళి 2011లో ముఖ్యమంత్రి చొరవతో పలు కీలక సవరణలు ప్రభుత్వం చేసిందన్నారు.జిల్లా కేంద్రంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో కోటి రూపాయల నిధులతో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమాన్ని నిర్మిస్తున్నామన్నారు.సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమ ఏర్పాటుకు చొరవ చూపిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు,కలెక్టర్ రవికి కృతజ్ఞతలు తెలిపారు.వయోవృద్ధుల కేసుల పరిష్కారంలో జగిత్యాల జిల్లా నెంబర్‌వన్‌గా నిలిచిందని, అందుకు కారకులైన కలెక్టర్ రవి,ఆర్డీవోలు



మాధురి,వినోద్‌కుమార్‌లను తమ సంఘం తరపున అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు పిసి హన్మంత రెడ్డి,యాకూబ్,బొల్లం విజయ్,కోశాధికారి వి.ప్రకాష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు అశోక్‌రావు, సత్యనారాయణ,కె.భీమయ్య,యూసుఫ్,బొబ్బా టి కరుణ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
రెండవ ఏఎన్ఎంలను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యూలరైజ్ చేయాలని,పనిభారం తగ్గించాలని రెండవ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ తెలిపారు.మంగళవారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పడాల మమత,రాష్ట్ర కోశాధికారి సాధుల వసంతతో కలిసి జగిత్యాల కలెక్టరేట్ వద్ద ఏఎన్ఎంలు ధర్నా నిర్వహించి జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతకు వినతిపత్రం అందజేశారు.మధురిమ,మమత,వసంతలు మాట్లాడుతూ గత 14 సంవత్సరాల క్రితం రెండవ ఏఎన్ఎంలుగా మేము కాంట్రాక్ట్



ప్రాతిపదికన రెగ్యూలర్ చేస్తుందనే ఆశతో ఎదురుచూస్తున్నా మమ్మల్ని పట్టించుకోవడం లేదని వాపోయారు.బతుకున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కంటివెలుగు కార్యక్రమానికి సంబంధించి ఆన్లైన్ చేయమని వారు తెల్పి చెప్పారు.ప్రభుత్వాలు మారుతున్నాయే తప్పా మా జీవితాలు మారడం లేదని,ఇప్పటికైనా ప్రభుత్వం మమ్ములను ఎలాంటి పరీక్షలు,షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని మధురిమ,మమత,వసంతలు ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 16 నంబర్ జీవోలో మమ్మల్ని చేర్చి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో గూడూర్ జయప్రద, ముదుగొండ శైలజ,రాసమళ్ల విజయలక్ష్మి,జవ్వాజి మేరి,రామగిరి సుప్రియ,చిక్కోటి భాగ్యలక్ష్మి, వెంగల నీరజ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేపట్టాలి

**మానకొండూర్, ప్రభాతవార్త :**
మానకొండూర్ నుండి అన్నారం వరకు రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేపట్టాలని మండల వివిధ శాఖల అధికారులకు సుడా చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జివిఆర్ నివాసంలో విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బిఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఆర్ మాట్లాడుతూ మానకొండూర్ నుండి అన్నారం వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా డ్రైనేజీ నిర్మాణం, విద్యుత్ లైన్లు, త్రాగునీటి పైపుల సమస్య అలాగే వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. రోడ్డు విస్తరణ పనులతో పాటు అభివృద్ధి పనులను చేపట్టినప్పుడే రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. వివిధ శాఖల పరమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. మరికొద్ది మాసంలో ఎలక్షన్లు రానున్నాయని రోడ్డు విస్తరణ పనులపై అధికారులు నిర్లక్ష్యం చేమవద్దని పనులు పూర్తి



చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మానకొండూర్ సర్పంచ్ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, మండల శాఖ అధికారులు శిరీష, ఎండి ఫసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
మాస్టర్ ప్లాన్‌ని వెంటనే రద్దు చేయాలని జిల్లా వ్యాప్తంగా తరలివచ్చి కలెక్టరేట్‌ను ముట్టడించిన రైతు సోదరులందరికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ జగిత్యాలలో మాస్టర్ ప్లాన్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జగిత్యాలలో అర్బన్ మండలాల్లోని చల్‌గల్,అంబారిపేట, అంతర్గాం, హస్నాబాద్,కండ్లపల్లి,కిష్టంపేట్,హన్మాజిపేట,పోరండ్ల,బాలపల్లి,తిప్పన్నపేట,లక్ష్మీపూర్,పొలాస,తిమ్మాపూర్,రఘురాములకోట,నర్సింగాపూర్,మోత,వెల్దుర్తి,రాజారాం,ధరూర్,లింగంపేట,తదితర గ్రామాల్లోని రైతుల విలువైన భూములు, మాస్టర్‌ప్లాన్ ద్వారా ఇండస్ట్రియల్, రిక్రియేషన్, జోన్ల ద్వారా తీవ్ర నష్టం వాటిల్లి రైతులు ఇక భవిష్యత్తులో పంటలను పండించకుండా ఉంటే ప్రజలు ఏం తిని బ్రతుకుతారని,ఆకలి చావులు చూడవలసిన ప్రమాదం ఉన్నందున వెంటనే మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,బిసి సంక్షేమ సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,బిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాధాకిషన్,యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ స్వామి,బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీపతి రమేష్,బిసి సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దీటి వెంకటేష్,బిసి నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్,బండారి సాయిరాజ్ గౌడ్,సామల సతీష్,గాజెంగి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19న రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఈ నెల 19వ తేదీ గురువారం నాడు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో లెక్కింపు జరగనుందని తెలిపారు.

## కోరుట్ల వార్త

# పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**
మండలంలోని పైడిమడుగు ప్రభుత్వ పాఠశాల 1995 96 సంవత్సర పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం మరమ్మ ఆలయం వద్ద నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.పూర్వవిద్యార్థులైన డిపిఓ పల్లికొండ నరేష్‌ను ఉపాధ్యాయులు,పూర్వవిద్యార్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.నర్సయ్య,శ్రీనివాస్,పూర్వ విద్యార్థులు శ్రీనివాస్,జగదీశ్వర్,హన్మంతు,ప్రవీణ్,తిరుపతిరెడ్డి,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడాలో యువత రాణించాలి

**సుడా చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవిఆర్**

**అన్నారంలో రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరం**

**మానకొండూర్, ప్రభాతవార్త :**




యువత క్రీడలో రాణించి రాష్ట్రానికి మంచి పేరు ప్రాఖ్యాతలు తీసుకురావాలని సుడా చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం మండలంలోని అన్నారం గ్రామంలో రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సీనియర్ పురుషుల విభాగం శిక్షణ శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పాల్గొన్నారు. శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి క్రీడాకారులతో కలిసి జివిఆర్ కొంతసేపు ఆటలాడారు. ఈ సందర్భంగా జివిఆర్ మాట్లాడుతూ అన్నారం గ్రామంలో నుండి సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయికి ఎంపికైన యువ క్రీడాకారులను ముందుగా అభినందించారు. యువక్రీడాకారులు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని జాతీస్థాయిలో రాణించాలని సూచించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన జివిఆర్, ముఖ్య అతిథులకు గ్రామశాఖ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, గ్రామసర్పంచ్ బొట్ల కిషన్, ఎంపీటీసీ రాజనర్సు, మానకొండూర్ సర్పంచ్ పృథ్వీరాజ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పురం అనిల్, వీరేశం, రామస్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భూతగాదాల్లో దాడి ఘటనలో ఏడుగురు వ్యక్తుల రిమాండ్

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
భూ తగాదాల్లో దాడి ఘటనలో బాధితుని ఫిర్యాదు మేరకు ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ సీఐ ఉపేందర్ తెలిపారు. ఈ నెల 15వ తేదీన బద్దెనపల్లి గ్రామ శివారులో ఇరు కుటుంబాల మధ్య భూవివాదం కారణంగా జరిగిన దాడిలో ఫిర్యాదిదారు గుండవేని మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అంకుశాపూర్‌కు చెందిన జడల శ్రీధర్, జడల అలియాస్ జీల శేఖర్, జడల అలియాస్ జీల చందు, జడల అలియాస్ జీల సంజీవ్, జడల లచ్చయ్య, జడల శ్రీకాంత్, జడల అలియాస్ జీల కైలాసంపై హత్యాయత్నం అభియోగంపై విచారణ చేసి అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

జగిత్యాల వార్త

# రైతుల పక్షాన ఉంటా : ఎమ్మెల్యే

**మాస్టర్ ప్లాన్ రద్దుకు నాది భరోసా**

**మాస్టర్ ప్లాన్ ముసాయిదా మాత్రమే....**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణ శంకులపల్లి, మోతె,నర్సింగాపూర్ గ్రామ ప్రజా ప్రతినిధులు,నాయకులు,రైతులు,మహిళలు,మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా వ్యవసాయ భూములను వ్యాపార, రిక్రియేషన్,ఇతర జోన్‌ల నుండి తొలగించాలని వాటిని యదావిదిగా కొనసాగించాలని వినతి పత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రైతుల భూములను జోన్‌ల నుండి తొలగిస్తామని,మాస్టర్‌ప్లాన్ రద్దుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.



## తాగునీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**
జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామ బావాజీపెల్లిలో త్రాగడానికి నీటి సమస్య ఉన్నదని గతంలో ఉన్న బోరు మోటర్ చెడిపోవడం వల్ల గ్రామ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని బావాజీపల్లి గ్రామానికి త్రాగునీటి సౌకర్యార్థం బోర్ మోటర్ మంజూరు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బోర్ మోటర్ మంజూరుకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్,బావాజీపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలిఃఎస్టీయూ



**జగిత్యాల,ప్రభాతవార్త :**
జీవో 317 ద్వారా స్థానికత కోల్పోయి అన్యా యం జరిగి ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు వెంటనే తగు న్యాయం చేయాలని ఎస్టీయూ జిల్లా శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ మేరకు డిఇవో జగన్మోహన్‌రెడ్డికి ఎస్‌టియూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్,మచ్చ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టబోయే బదిలీల్లో వారికి తగు న్యాయం చేయాలని కోరారు.అలాగే బదిలీల,పదోన్నతుల జాబితాలో ఎటువంటి అవకతవకలు లేకుండా సజావుగా పూర్తి అయ్యేలా జిల్లా విద్యాశాఖ అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రాతినిధ్యం చేశారు.

# ఐస్‌క్రీమ్ మిల్క్ పార్లర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణ కొత్త బస్టాండ్ ఔట్ గేట్ ఎదురుగా నాగార్జున డెయిరీ శ్రీగీతా ఐస్ క్రీమ్ అండ్ మిల్క్ పార్లర్‌ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమం లో నాగార్జున డెయిరీ చైర్మన్ ప్రభాకర్‌రావు,కౌన్సిలర్ జుంబర్తి రాజ్‌కుమార్,ఎంపిపి రాజేంద్ర ప్రసాద్,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందు,జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కట్ట రాజేంధర్,మండల రైతుబంధు సమితి కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి,ఎఎంసి వైస్ చైర్మన్ అనిఫ్, క్యాంప్, విద్యాగనర్ రామాలయం చైర్మన్‌లు నరేష్, తిరుపతి,నాయకులు పృత్వి,రాజీ రెడ్డి,క్రాంతి,వంశీ బాబు,తదితరులు పాల్గొన్నారు.



## దయాల మల్లయ్య-రాజవ్వ విగ్రహాలను ఆవిష్కరణ

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణ గొల్లపల్లి రోడ్డులో పట్టణానికి చెందిన దయాల మల్లయ్య-రాజవ్వల స్మారకార్థం వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరై మంగళవారం విగ్రహాలను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్,టిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్,మెట్టబట్టి దయాల కిష్టయ్య,దయాల శంకర్,మల్లేషం,జగన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసిలకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గాజుల నాగరాజు మాట్లాడుతూ బిసిలకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని అన్నారు.బిసిలు అమాయకంగా వారి వారి పార్టీలో పనిచేస్తూ, జెండాలు మోస్తూ ఓట్లు వేసే బానిసలుగా మారిపోయారని మరికొన్ని పార్టీలలో బిసిల ప్రాతినిధ్యం నామ మాత్రమేనన్నారు.బిసిలకు అన్ని రంగాల్లో తీరని అన్యాయం జరుగుతుందని ఎస్సీ సంఘాలు,ఎస్టీ సంఘాలు,ముస్లిం మైనార్టీ సంఘాలతో పాటు ఓసి కుల సంఘాల వారు మద్దతిస్తామన్నా బిసిలకు ఇసమంతైనా చలనం లేకపోవడం బాధాకరం అన్నారు.అయితే ఏ రాజకీయ పార్టీలను,నాయకులను తప్పు పెట్టాల్సిన అవసరం లేదని,బిసిలే తమకు కొన్ని పదవులైనా ఎందుకివ్వరని అడగలేనటువంటి పరిస్థితిలో ఉన్నారని వాపోయారు.మరి అది బిసిల మూర్ఖత్వమో,దౌర్భాగ్యమో అర్థం కావడం లేదని,55 శాతం ఉన్న బిసిలకు సముచిత స్థానం కల్పించాలని,బిసిల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల నాగరాజు,రాష్ట్ర కార్యదర్శి జనగామ రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం చిన్న గంగాధర్,ముత్యాల స్వామి,జిల్లా కార్యదర్శి ఉప్పుల రవి,బంగుడపు తిరుపతి,గుగ్గిల్ల సత్యనారాయణ,గంగాప్రసాద్‌లతో పాటు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే


**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
పెద్దపల్లి నియోజక వర్గంలో 174 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి కింద మంజూరు అయిన 86,62,500 రూపాయల విలువజేసే చెక్కులను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్‌లు, పిఏసిఎస్ చైర్మన్‌లు, ఎఎంసి చైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణాధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కౌన్సెలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కో ఆప్షన్‌లు, ఉప సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గడపగడపకు కాంగ్రెస్ పార్టీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
పెద్దపల్లి పట్టణంలోని 12, 29వ వార్డుల్లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గడపగడపకు కాంగ్రెస్‌లో భాగంగా ఆయా డివిజన్లలోని కంచెర బావి, సాగర్ రోడ్డు, కోటి ప్రాంతాలలో మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన పరంగా విఫలమైన తీరును తెలియజేస్తూ, కాంగ్రెస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కార్యక్రమాన్ని ముందుకు సాగించారు. రానున్న రోజుల్లో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూతగడ్డ సంపత్, భూషనవేన సురేష్ గౌడ్, సయ్యుద్ మస్తర్, నేతెట్ల కుమార్, తాండూరి శ్రీనివాస్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, ఈర్ల స్వరూప, దొడ్డుపల్లి జగదీష్, ఖాజా, ఫిరోజ్ ఖాన్, బొంకూరి అవినాష్ తదితరులున్నారు.



మెటుపల్లి వార్త



## అంతిమయాత్రలో పాల్గొన్న జడ్పి చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం కేశనపల్లి వార్డు సభ్యుడు, బిఆర్ఎస్ నాయకుడు రామగళ్ల రమేష్ తండ్రి రాములు అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం ఆయన అంతిమయాత్రలో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాములు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనతోపాటు కేశనపల్లి సర్పంచ్ నూనె కుమార్‌తోపాటు బిఆర్ఎస్ నాయకులు తాత బాలు, మధు, గాధం శ్రీనివాస్ తదితరులున్నారు.

## టిడిపితోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి



పెద్దపల్లి, ప్రభాతవార్త.

టిడిపితోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి జరుగుతుందని సీనియర్ నాయకులు అక్కపాక తిరుపతి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్తెం శ్రీనివాస్ ముదిరాజ్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సమక్షంలో టిడిపి పార్టీలో చేరడంపై వారు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నాయకులు అక్కపాక తిరుపతి, సిరవేని స్వప్నల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం సందర్భంగా టిడిపిలో చేరిన శ్రీనివాస్, రైల్వే విశ్రాంత ఉద్యోగి కలవేన రాజేశంలను వారు ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో మళ్లీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో టిడిపి పార్టీ పూర్వ వైభవాని న్ని సంతరించుకోవడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలవేన రాజేశం, కొండమూలి వెంకటేష్, కల్లెపల్లి సాగర్, మల్లేశం, పోగుల సతీష్, చిలువేరి వెంకటేష్, బంగారు శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఖమ్మం కదనభేరికి 500 మంది బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

-- మానకొండూరు ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్




తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ఖమ్మంలో బుధవారం నిర్వహించే బిఆర్ఎస్ ఆవిర్భావ సభ ఖమ్మం కదనభేరికి వెళ్ళేందుకు మానకొండూరు నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ సైన్యం సిద్ధమైందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ తెలిపారు. ఎల్ఎండి కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ అధ్యక్షతన బుధవారం ఖమ్మంలో నిర్వహించే భారత రాష్ట్ర సమితి భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి 500 మంది ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యువ కెరటాలు తరలి వెళ్తారని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి బుధవారం ఉదయం 8 గంటలకు బయలుదేరి, మధ్యాహ్నం 2 గంటల వరకు బహిరంగ సభకు చేరుకుంటారని వివరించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంగళవారం పెద్దపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, హరిపురం సర్పంచ్ గుండేటి మధు యాదవ్, బుద్దె పోశెట్టి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి ఆర్ధిక సహాయం అందజేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడిని జనగామ శ్రీనివాస్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి తీవ్రగాయాలు కాగా సర్వాయి పాపన్న సంక్షేమ సంఘం మండల కార్యదర్శి మెడగోని శ్రీనివాస్ గౌడ్, ప్రచార కార్యదర్శి బాలసాని సంపత్ గౌడ్‌లు ఈ విషయాన్ని జిల్లా అధ్యక్షులు మేడగొని బుచ్చయ్య గౌడ్‌కు సమాచారం అందించగా వెంటనే తాడి కార్పొరేషన్‌కు పంపించి 15వేలు ప్రభుత్వం నుండి రాగా బాధితుడికి మంగళవారం జిల్లా బిసి కార్పొరేషన్ ఆఫీసర్ రాజ మనోహర్ రావు అందజేశారు.

## కొలనూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం కొలనూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నూనతనంగా ఎల్లమ్మ ఆలయాన్ని నిర్మించారు. మంగళవారం మారు బోనాలు తీశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు తిరుపతిగౌడ్,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సతీష్‌గౌడ్, నాయకులు వెంకటేశం,బుర్ర పవన్,బొంబోతుల సత్తయ్య, నేరెళ్ల శేఖర్, బుర్ర శ్రీనివాస్,పులి మల్లేశం,సాయి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎంఅర్ఎఫ్ చెక్కుల పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 17వార్డులో సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ మంగళవారం అందజేశారు.పంతం రేవతికి 19 వేలు,కుస లక్ష్మికి 25000వేలు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు మాజి కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్,సింగం శరత్,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్టిని పరిగణిలోకి తీసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

ఉపాధ్యాయ ప్రమోషన్లలో కామన్ సీనియార్టిని పరిగణలోకి తీసుకోవాలని వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవత ప్రభాకర్ అన్నారు.శనివారం బాలుర పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ నియామక ప్రకియలో వ్యాయామ ఉపాధ్యాయిల కోసం నిర్వహించే ప్రమోషన్లలో కామన్ సినియార్టి పరిగణలోకి తీసుకోవాలన్నారు.చాల ఏళ్లుగా ప్రమోషన్ లేకపోవడంతో వ్యాయామ ఉపాధ్యాయిలు తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారని అన్నారు.వ్యాయామ విద్యా పరిరక్షణ కొసం ఉపాధ్యాయిలలో నెలకొన్న తీవ్ర అసంతృప్తిని తగ్గించడానికి ప్రభుత్వ క్రీడా విద్యా రంగ పరిరక్షణలో సినియారిటిని తీసుకొని వెంటనే పదొన్నతులు చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు,రవీందర్,మొహియిద్దిన్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం, ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పెట్టెం రామ్మయ్య ఇటీవల అనారోగ్యానికి గురి అయ్యి ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, మంజూరైన 27వేల రూపాయల చెక్కు మంజూరు అయ్యింది. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశలతో లబ్ధిదారునికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లం కుమారస్వామి ఆధ్వర్యంలో చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఆర్సం రవీందర్, నాయకులు బగ్గని శ్రీనివాస్, బగ్గని మొగిలి, కొలిపాక శంకర్, ఇటిక్యాల రమేష్, గోస్కుల సదయ్య, జంబోజు రాఘవచారి, పర్శ ఓదెలు తదితరులున్నారు.

# కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ కో ఆర్డినేటర్ డీసిసి వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహన్ చారి అధ్యక్షతన మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ గ్రామ కమిటీలను నియామించారు. ఈ సందర్భంగా టేకుర్తి, గడ్డివానిపల్లి, సీతంపేట, బూజునూరు, వంతడుపుల గ్రామాలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు యువనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కొనసాగింపుగా జనవరి 26 నుండి రేవంత్‌రెడ్డి చేపట్టనున్న హాత్సే హాత్ జూడో అభియాన్ పాదయాత్రకు మద్దతుగా ఎక్కడి వారు అక్కడే వారి గ్రామాలలో జాతీయ జెండాను ఎగురవేయాలి అని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతీ గ్రామంలో నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, వచ్చే ఎన్నికలలో హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీడని మిస్టరి పోలీస్‌స్టేషన్ నుండి వడ్డి వ్యాపారి పరార్?

బాధితులు వారం క్రితమే వడ్డి వ్యాపారిని పట్టుకోని పోలీసుకు అప్పగింత

50 తులాలబంగారం రికవరి చేసినట్లు సమాచారం

మిస్టరీని చేదించాలని బాధితులు పోలీసులను వేడుకోలు




జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడకు చెందిన రెగొండ నరేష్ జగిత్యాలలో వడ్డి వ్యాపారం నిర్వహిస్తు ఉండేవాడు. సూమారు వంద మంది పైనే నరేష్ కు డబ్బులు వడ్డికి ఇవ్వడమే కాకుండా, బంగారం కుదపెట్టి డబ్బులు తీసుకున్నారు. అంతే కాకుండా భూములు సేల్ డిడ్ చేసుకోని డబ్బులు ఇచ్చినారు. సుమారు 10 కోట్ల నుండి 20 కొట్ల పైననే అప్పులు చేసి 2021 సెప్టెర్‌లో మాసంలో నరేష్ కుటుంభ సభ్యులతో పారిపోయాడు. దీంతో భాదితులు అనేక మంది స్టేషన్‌లో పిర్యాదులు చేశారు ఎలాంటి ఆచూకి లభ్యంకాలేదు. కాగా గత వారం రోజుల క్రితం భాదితులు వల పన్ని హైద్రాబాద్‌లో లోని దిల్‌సుక్‌నగర్‌లో నరేష్‌ను పట్టు కోని జగిత్యాల పోలీసులకు అప్పగించారు.కాగా పోలీసులు నరేష్‌ను అదుపులోకి తీసుకోని లోతుగా విచారించినట్లు సమాచారం.ఈ విచారణలో నరేష్ , స్వర్లకారులు, కోంత మంది వడ్డి వ్యాపారుల వద్ద బంగారం తాకట్టు పెట్టనట్లు విచారణలో వెల్లడైంది. కాగా పోలీసులు వారి వద్ద నుండి తాకట్టు పెట్టిన బంగారం 50 తులాల పైనే రికవరి చేసినట్లు సమాచారం. అంతే కాకుండా నరేష్ జగిత్యాలకు వచ్చాడని తెలియగానే అనేక మంది భాదితులు పోలీస్ స్టేషన్ చేరుకోని సిఐ కిషోర్‌కు తమ గోడును విన్నమించుకోగా మీకు న్యాయం చేస్తానని భాదితులకు హమి ఇచ్చినట్లు సమాచారం. కాగా నరేష్ పరార్ అయినట్లు తెలియగానే నరేష్ భాదితులు మంగళవారం పోచమ్మవాడలో సమావేశం ఏర్పాటు చేసుకోని తదుపరి కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. కాగా పోలీసులు బంగారం పోలీసులు రికవరి చేసినట్లు బాధితులు పేర్కొంటుడగా అబంగారం ఎవరి వద్ద ఉన్నది తెలియాలని, నరేష్ అసలు ఎక్కడ ఉన్నాడు అనే మిస్టరిని చేదించాలని, మాకు న్యాయం చేయాని భాదితులు పేర్కొంటున్నారు.

# వేధింపులు భరించలేక

## వివాహిత ఆత్మహత్య...

వేములవాడ, ప్రభాతవార్త :

వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వేములవాడ మండలం హన్మక్కపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పట్టణ సీఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం హన్మక్కపల్లి గ్రామానికి చెందిన కన్నం రాకేష్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన 16 ఏళ్ల మైనర్ బాలికను ప్రేమించాలంటూ వెంటపడుతుండడంతో బాలిక తల్లి పొత్తూరి సుమలత(33) తన కూతురి వెంట పడవద్దని చెప్పింది. దీంతో రాకేష్ అతడి బంధువు సుద్దాల గ్రామానికి చెందిన దొబ్బల జ్యోతి కలిసి పొత్తూరి సుమలతను తీవ్రంగా అవమానించి బెదిరింపులకు గురిచేస్తుండడంతో వారి వేధింపులు భరించలేక మంగళవారం ఉదయం 7 గంటలకు తన ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ సీఐ తెలిపారు.

# పొలంలోనే ఆగిన రైతు గుండె..

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మంగళ్లపల్లిలో ఉప్పుల మల్లేశం(55) అనే రైతు గుండెపోటుతో మృతి చెందాడు.మంగళవారం మల్లేశం తన వ్యవసాయ పొలంలో గెట్టులు సమానం చేస్తున్న సమయంలో రైతుకు ఛాతీలో నొప్పిరావడంతో, పొలంలోనే కుప్ప కూలాడు. గమనించిన కుటుంబ సభ్యులు వేములవాడ ఏరియా ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మల్లేశం మృతి చెందినట్లు వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతినికి భార్య భూలక్ష్మి,కొడుకు, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు.

# భక్తులకు కొంగు బంగారం

## వీరభద్రస్వామి దేవాలయం

**-జెడ్పిటిసి పుల్కం అనురాధ నర్సయ్య**

ప్రభాతవార్త,గంగాధర



గంగాధర మండలం కోట్లనర్సింహులపల్లి వీరభద్రస్వామి దేవాలయం భక్తులకు కొంగు బంగారంగా నిలుస్తుందని గంగాధర జెడ్‌పిటిసి సభ్యురాలు పుల్కం అనురాధ నర్సయ్య అన్నారు. వీరభద్రస్వామి వార్షికోత్సవంలో బాగంగా జెడ్‌పిటిసి దంపతులు కుటుంబ సమేతంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు చేశారు. పూజారుల ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఆలయంలో భక్తులకు సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆలయ కమిటికి సూచించారు. కోరిన కోర్కెలు తీర్చడంలో వీరభద్రస్వామి ప్రత్యేకత సంతరించుకున్నదని ప్రజలు నమ్ముతారని అన్నారు. ఆకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట కవిత మల్లారెడ్డి జెడ్‌పిటిసి దంపతులకు శాలువాతో సన్మానించారు.




# చిగురుమామిడిలో తాళం వేసి ఉన్న రెండిండ్లలో దొంగతనాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల కేంద్రంలో ఇండ్లకు తాళాలు వేసి ఉన్న రెండు ఇండ్లలో రాత్రి సమయంలో గుర్తుతెలియని దొంగలు తాళాలు పగులగొట్టి



దొంగతనం చేసినట్లు బాధితులు అల్లెపు రాణి, గంగుల నాగలక్ష్మిలు ఇచ్చిన ఫిర్యాధు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ అంటున్నారు. పండుగ పూట తల్లిగారింటికి, బంధువుల ఇంటికి వెళ్ళాల్సి రావడం, ఫలితంగా ఇంటికి తాళం వేసి వెళ్ళినట్లు, వచ్చి చూసే సరికి తాళం పగులగొట్టి ఇంటిలో ఉన్న వస్తువులు, బీరువాలో వస్తువులు చిందర వందర చేసి రెండు ఇండ్లలో బంగారం, వెండి వస్తువులు దొంగలు చోరీ చేశారని ఫిర్యాధులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. దాదాపు దొంగిలించిన సొత్తు విలువ లక్ష రూపాయల వరకు ఉంటుందని బాధితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. దొంగలను వీలైనంత తొందరలో పట్టుకుంటామని, ప్రజలు వేరే ఊర్లకు వెళ్ళాల్సి వచ్చినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు. ఒకే రోజు రెండు దొంగతనాలు జరగడంతో చిగురుమామిడి గ్రామ ప్రజలు భయపడుతున్నారు. సీసీ పుటేజీల ఆధారంగా దొంగతనానికి సంబంధించిన వివరాలతో బాటు అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించే పనుల్లో పోలీసు శాఖ నిమగ్నమైందని ఎస్సై సుధాకర్ అంటున్నారు.

# సీతారాముల కళ్యాణానికి కోటి తలంబ్రాల సేకరణ

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



భద్రాచలంలో కొలువైన శ్రీరామచంద్రునికి శ్రీరామనవమి సందర్భంగా జరిపే సీతారాముల కళ్యాణానికి కోటి తలంబ్రాల సేకరణలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన గజెల్లి రామకృష్ణ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఉడతా భక్తిగా వడ్లను గోటితో వొలిచి తలంబ్రాలుగా మార్చి భద్రాచలం పంపీయనున్నట్లు తెలిపారు. ఈ మహత్తర కార్యంలో తాము పాలు పంచుకున్నందుకు వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# నేటి నుండి కంటి వెలుగు ప్రారంభం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన చల్లూరు గ్రామంలో నేటి నుండి కంటి వెలుగు ప్రారంభంకానున్నట్లు ఎంపిడివో కె. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# గోదావరిఖనిలో సంచలనం సృష్టిస్తున్న జికె వ్యాఖ్యలు

**- ఊరంతా నిండిన ఆర్ఎఫ్‌సిఎల్ అవినీతి**

**- వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేస్తున్న రియాజ్**

**- ఎంత వసూలు చేశారు - ఎవరికి ఎంత ఇచ్చారో బయట పెట్టండి**





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితుల పక్షాన ఏర్పడిన అఖిల పక్షం నుంచి కాంగ్రెస్, ఐఎన్‌టియుసి సీనియర్ నాయకుడు గుమ్మడి కుమారస్వామి బయటకు రావడం ఈ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. ఈ ప్రాంతంలో జికెగా గుర్తింపు పొందిన గుమ్మడి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ అయినప్పటికీ కాస్త సామాజిక న్యాయం అని ఏదైనా ఉంటే పూర్తిగా అన్యాయం చేయకూడదని పేదల పక్షం వహిస్తుంటారన్న పేరు కూడా ఆయనకు ఉంది. ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియాలో వందలాది మంది నుంచి కోట్లాది రూపాయలు అక్రమంగా వసూలు చేశారని మొదటగా అభియోగాలు చేసింది జీకేనే. డబ్బులు తిరిగి అమాయక నిరుద్యోగులకు వాపస్ చెల్లించాలని 2021 డిసెంబర్ నెలలో మొట్టమొదటి సారిగా గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి డిమాండ్ చేసింది కూడా ఆయనే. ఈ వ్యవహారం బట్టబయలు చేయడం కోసం మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్ రావు గొంతు విప్పించింది కూడా జీకేనే అని భావిస్తున్నారు. ఆ తరువాత ఈ అక్రమ వసూలు చేసిన వారి లాబీయింగ్ అనేక మలుపులు తిరిగిన విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే ముంజం హరీష్ అనే కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇక ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఒక అఖిల పక్షం ఏర్పాటు చేశారు. ఇక అప్పటి నుంచి మరికొందరు నాయకులు కూడా అఖిల పక్షంలోకి రంగ ప్రవేశం చేశారు. అప్పటి వరకు 20 నుంచి 30కోట్ల రూపాయలు చేతులు మారాయని తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఇక అప్పటి నుంచి అన్ని లెక్కలు పరిశీలించిన అఖిల పక్షం నాయకులు 17 నుంచి 18 కోట్ల రూపాయలు వసూలు చేశారని ఒక దశలో తేల్చారు. ఈ డబ్బులు అక్టోబర్ 25వ తేదీ నాటికి ఇప్పిస్తామని ప్రకటించారు. ఇది కూడా కొంత తగ్గిస్తామని తెలిపారు. ఇక అప్పటి నుంచి నాయకుల లాబీయింగ్‌లు తీవ్రమైనట్లు తెలుస్తుంది. అఖిల పక్షం ముందు మొత్తం లెక్కలు స్పష్టం చేయనట్లుంది. ఎందుకంటే అక్టోబర్ 25వ తేదీన డబ్బులు వాపస్ చేయకుంటే సబ్ కాంట్రాక్టర్లను వీరు ఎందుకు ఉపేక్షించాలి ? అసలు అఖిల పక్షం బాధితుల పక్షమే ఉండాల్సి ఉంటుంది కదా. కొందరు అఖిల పక్షం నుంచి వైదొలిగినప్పటికీ దాదాపు 2కోట్ల రూపాయలు ఇక్కడి ప్రముఖులకు పంపిణీ జరిగిందని బహిరంగంగానే చెప్పడాన్ని గమనించాలి. అలాగే మరెందుకు ఈ వాయిదాలు వేశారన్న ఎదురు ప్రశ్నలు వస్తున్నాయి. డబ్బులు చెల్లించడం, వాయిదాలు వేసిన నాటి నుంచి అఖిల పక్షంలో విబేధాలు తలెత్తాయి. ఫలితంగా సిపిఐ, ఆ తరువాత సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, సిపిఎం ఇలా అందరూ వైదొలిగారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులు జికె వైదొలిగాక ఎందుకు కొన్ని వాస్తవాలు బయటకు వస్తున్నాయి అనే విషయం ఇక్కడ గమనించాలి. అసలు టిఆర్ఎస్ నాయకులు ఈ జాబ్స్ మాఫియా దందా నడిపిస్తున్నారన్న ఆరోపణలున్నారు. వారు వేసిన అఖిల పక్షంలో సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్ లాంటి పార్టీలు చేరడం ఒక విమర్శకు దారి తీసింది. చివరికి ఈ మూడు పార్టీలు వైదొలిగినప్పటికీ వాస్తవాలు బయట పెట్టకపోవడంతో అనేక అనుమానాలకు గురి చేస్తుంది. అఖిల పక్షం సభ్యులు నిజాయితీగా ఉన్నట్లయితే వాస్తవాలు ఇప్పటికైనా బయట పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నరు. జీకే ఇక్కడ కొన్ని రాజకీయ పార్టీల నాయకులతోపాటు కొందరు ప్రముఖులు, పత్రికా విలేకరులకు కూడా డబ్బులు ముట్టాయని తీవ్రమైన అభియోగాలు చేశారు. మరి వాస్తవాలు బయటకు రావాలని హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మద్ కూడా గరం గరం వ్యాఖ్యలు చేస్తూ, జికెను అభినందించారు. ప్రజలను గంధరగోళానికి గురి చేస్తున్న ఈఅపోహలు తొలగించడానికి అఖిల పక్షంతోపాటు ఈ జాబ్స్ మాఫియాకు సూత్రదారులు ఒకసారి నిజా నిజాలు ఒక శ్వేత పత్రం ద్వారా బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 78 మంది బోకర్ల పేర్లతోపాటు ఎంత మందికి గేట్ పాసులు ఇప్పించారో వివరాలు తెలియజేయాలని అన్నారు. కాంట్రాక్టు కార్మిక ఉద్యోగం కోసం లక్షల రూపాయలు వసూలు చేసి దళారులు బేషరతుగా ఎవరి డబ్బులు వారికి వాపస్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి



**జగిత్యాల,ప్రభాతవార్త :** రాష్ట్రంలో బీసీ కుల జన గణన వెంటనే చేపట్టాలని జగిత్యాల బిసి నాయకులు అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులగణన వెంటనే బీహార్ మాదిరిగానే చేపట్టాలని జగిత్యాల జిల్లో బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేశారు. కుల జన గణన ద్వారా సామాజిక, ఆర్థిక, విద్య, తదితర రంగాలలో అత్యంత వెనుకబడిన వారిని గుర్తించడానికి అవకాశం ఉంటుందని, అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఏడాది కాలం దాటిన ఇంకా చేపట్టడం లేదని, వెంటనే కుల, జన గణన చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బిసి సంక్షేమ సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాధాకిషన్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ స్మామాట్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీపతి రమేష్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దీటి వెంకటేష్, బిసి నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్, బండారి సాయిరాజ్ గౌడ్, సామల సతీష్, గాజెంగి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులు పెట్టవద్దు

**- మాస్టర్ ప్లాన్ పట్టణానికి పరిమితం చేయాలి - రైతుల భూముల హక్కులపై ఆంక్షలు పెట్టొద్దు**

**- రైతుల అభిప్రాయాలను గౌరవించాలి - మాస్టర్ ప్లాన్ జీవోను రద్దు చేయాలి**

**- మాస్టర్ ప్లాన్ జీవోను రద్దు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేయాలి**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మాస్టర్ ప్లాన్‌తో రైతులను ఇబ్బంది పెట్టవద్దని అవసరానికి భూములు విక్రయించేలా సదుపాయం ఉండాలే తప్ప రైతులను నష్టపరిచే విధంగా ఉండకూడదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం అంబారిపేట్, హస్నాబాద్ గ్రామాలను మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. బిడ్డ పెళ్లికోసం భూమి అమ్ముదామంటే ఎవరు ముందుకు వస్తలేరని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఊరి భూముల ఇవ్వమని, రైల్వే లైన్‌కు ఇచ్చినామని, ఎస్ఆర్ఎస్పీ కాలువకు పోయాయని, ఇప్పుడు మాస్టర్ ప్లాన్‌కు భూమిని ఇవ్వమని, మా భూములపై ఆంక్షలు తొలగించండి అంటూ అంబారిపేట గ్రామ ప్రజలు ముక్తకంఠంతో నినాదించారు. మాస్టర్ ప్లాన్ రద్దు కోసం మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ పల్లెలో పరిశ్రమల జోన్‌తో పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందని, నివాసాలకు సమీపంలో పరిశ్రమల జోన్ ఏర్పాటు చేయవద్దని, రైతులు తమ భూముల వినియోగంపై హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. పారిశ్రామిక జోన్‌తో కాలుష్యం పెరుగుతుందని, పరిశ్రమల జోన్‌లో కేవలం పరిశ్రమలు పెట్టేందుకే వినియోగించాలని, ఇతర అభివృద్ధి పనులకు వినియోగించే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్సీ అన్నారు. రైతులు భూములు వినియోగించుకునే స్వేచ్ఛ కోల్పోయే ప్రమాదం ఉందని, భూముల విలువలు తగ్గిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారని, గ్రామ సభలో ప్రజల తీర్మానానికి అనుగుణంగా పూర్తిగా రద్దు చేస్తూ నోటిషికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొడిసెల గంగాధర్, ఉప సర్పంచ్ మల్లేషం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలో మంథని విద్యార్థినికి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి



**మంథని - ప్రభాతవార్త:** అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో వివేకానందుని జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థిని వేల్పుల శ్రీజ ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా మంగళవారం మండల విద్యాధికారి దాసరి లక్ష్మి మెమెంటో అందజేశారు. గోదావరిఖనికి చెందిన అక్షర ఫౌండేషన్ వారు జిల్లాస్థాయిలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీలో వేల్పుల శ్రీజ ప్రథమ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎస్సీ, ఎస్టి ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన విద్యాశాఖ మంత్రి



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆమె నివాసంలో తెలంగాణ ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ డైరీ, క్యాలెండర్, గోడప్రతులను మంగళవారం ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లతో కూడిన షెడ్యూల్ విడుదల చేయడం పట్ల ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాదవ్ వెంక్రటావు, ప్రధాన కార్యదర్శి రాజనర్సు బాబులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నునావత్ రాజు, నీలేటి ఎల్లయ్య, జరుపుల రాజేశ్వర్, నాయక్ రమేష్, రవి, రాజేష్, దామోదర్, విజయ్, మల్లయ్య గోవింద్ పాల్గొన్నారు.

# స్టడీ హౌసర్స్ మెయింటైన్ చేస్తూ ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

**- జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ**



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** పదవ తరగతి విద్యార్థులకు స్టడీ హౌసర్స్ మెయింటైన్ చేస్తూ ఉత్తీర్ణత శాతాని ్న పెంచాలి జిలా ్ల విద్యాశాఖాధికారి నారాయణ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం మండ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా విద్యాశాఖాదికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మార్చిలో రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల గురించి విద్యార్థులకు తగు సూచనలు తెలియజేశారు. అలాగే ఎంసెట్ నిర్వహణపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు భవిష్యత్‌లో ఏఏ అవసరాలు అత్యంతగా అవసరమవుతాయో వివరించాలని వాటిని తీర్చడానికి ముందు ఒక కార్యాచరణ అనేది ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ మహ్మద్ అబ్దుల్, ఉపన్యాసకులు ప్రమీల, బి.రాజేశం, సుధాకర్, రాజేంధర్, సరిత, శ్రీనివాస్, రాజ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ మల్లీశ్వరి పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలి

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇంటి ముందు నర్సింగాపూర్ మహిళలు నిరసన**

**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల మాస్టర్‌ప్లాన్‌ని రద్దు చేయాలని నర్సింగాపూర్ మహిళా రైతులు మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఇంటి ముందు నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మా భూములను తీసుకోవద్దని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. వారికి అండగా ఉంటానని, ఒక్క గుంట భూమిని కూడా ఎక్కడికి పోనిచ్చేది లేదని రైతులకు హామీ ఇచ్చారు. రైతుల భూములను మాస్టర్ ప్లాన్ నుంచి తొలగిస్తామని చెప్పారు.



# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి**

**వేములవాడ, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అన్నారు. వేములవాడ పట్టణంలో రెండో విడత కంటి వెలుగు మాక్ కౌన్సిలింగ్ సెంటర్‌ను కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, అధికారులతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఎమ్మెల్యే రమేష్‌బాబు సూచనలతో పట్టణంలోని 10వ వార్డు, 20వ వార్డులలో మాక్ కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించినట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు కంటి సమసనయలతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స చేయించుకోలేక కంటి చూపును కోల్పోతున్నారని, ప్రజలెవరూ అంధత్వ లోపంతో ఉండకూడదని ముఖ్యమంత్రి కేసీఆర్ సృష్టిని చూసే భాగ్యాన్ని కంటి వెలుగు ద్వారా తీసుకురావడం జరిగిందన్నారు. అంధత్వ రహిత రాష్ట్రంగా తెలంగాణను చేయడమే ముఖ్యమంత్రి సంకల్పం అన్నారు. ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో ఈ కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ లాంఛనంగా ప్రారంభిస్తారని, 19వ తేదీ నుండి పట్టణంలోని అన్ని వార్డులలో వైద్యాధికారుల ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లతో ప్రజలను సమీకరించి వార్డులో



ఏర్పాటు చేసిన సెంటర్లో వారికి కంటి పరీక్షలు జరపబడతాయని అవసరమైన వారికి అద్దాలు, మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్, కౌన్సిలర్లు సిరిగిరి చందు, రేగుల సంతోష్‌బాబు, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# హోంగార్డుకు ఉత్తమ పురస్కారం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న హోంగార్డు రమేష్ జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పోలీస్ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ చేతుల మీదుగా డ్రైవర్‌గా పనిచేస్తున్న రమేష్ ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం రావడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న హోంగార్డు రమేష్‌ను చందుర్తి పోలీసు సిబ్బంది అభినందించారు.

# బొగ్గు బ్లాక్‌లను ప్రవేటీకరణ నిలిపివేయాలి : ఏఐటీయూసీ



డిపిఈకి సంబంధం లేకుండా అమలు చేయాలని : గట్టయ్య, సీతారామయ్య

**రామగిరి, జనవరి17, ప్రభాతవార్త** సింగరేణి సంస్థలోని బొగ్గు బ్లాక్‌లను ప్రవేటీకరణ చేయాలనే దశగా కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు దోబూచులాట ఆడుతున్నాయని, అందులో భాగంగానే కేంద్రం బొగ్గు బ్లాక్‌లను ప్రవేట్ పరంకు అడుగులు వేస్తుంటే. రాష్ట్రం సంస్థకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లిచకుండా, ఓపెన్ కాస్టుల్లో, అండర్ గ్రౌండ్‌ల్లో కాంట్రాటీకరణకు అడుగులు వేస్తుందని ఏఐటీయూసీ అధ్యక్షులు వై. గట్టయ్య, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్యలు ఆరోపించారు. వివరాల్లోకి వెళ్ళితే మంగళవారం రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ కెవెల్ మహేంద్ర భవన్‌లో జరిగిన కేంద్ర కార్యవర్గ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణిలోని బొగ్గు బ్లాక్‌లను కేంద్రం ప్రవేట్ పరం చేస్తుంటే, రాష్ట్రం సింగరేణిలోని ఓపెన్ కాస్టుల్లో, అండర్‌గ్రౌండ్‌ల్లో కాంట్రాటీకరణకు పునుకుంటుదని మండ్డిపడ్డారు. వేంటనే బొగ్గు బ్లాక్‌లను ప్రైయివేట్ పరంను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని ఈసందర్భంగా హెచ్చారించారు. అదే విధంగా 11వ వేజ్‌బోర్డులో జరిగిన వేతన ఒప్పందంలో 19శాంతంతో పెంనుకు ఒప్పందం కుదరడంతో కార్మికుల్లో ఆనందం వ్యక్తమైతుందన్నారు. ఈక్రమంలో సిఎంఓఏఐ అధికారుల సంఘం డిపిఈకి గైడ్‌లైన్స్‌కి వ్యతిరేకంగా కార్మికుల జీతాలు పెంచారని కోల్ మినిస్టర్‌కి లేఖలను ఉపసంహారించుకోవాలన్నారు. డిపిఈకి గైడ్‌లైన్స్‌కి సంబంధం లేకుండా కార్మికుల వేతనం అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కార్మికులకు ఇన్‌కంట్యాక్సి వేసులుబాటు కల్పించాలని, అలాగే కార్మికుల సొంతింటి కల అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కొరకు, నూతన హక్కుల సాధనకు ఏఐటియూసీ నిరంతరంగా పోరాటం చేయడంకు సిద్ధంగా ఉన్నదని వారు పేర్కొన్నారు. అదే విధంగా కార్మికుల హక్కులను కాపాడటంకు నాయకులంతా కలిసికట్టుగా పోరాటాలకు సిద్ధమవ్వాలన్నారు. అదే విధంగా కార్మిక ఎన్నికలను వేంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు, కేంద్ర సభ్యులు ముస్కే సమ్మయ్య, ఎంఆర్సి రెడ్డి, శ్రీరాంపూర్, రామకృష్ణపూర్, బెల్లంపల్లి, గోలేటి, తదితర ఏరియాల నుంచి వచ్చిన నాయకులు మిరియాల రంగయ్య, బాజీ సైదా, అక్బర్ అలీ, ఎల్.ప్రకాశ్, వీరాస్వామి, రాంగోపాల్, చిప్ప నర్సయ్య, తిరుపతి, శేషయ్య, మడ్డి ఎల్లయ్య, తదితరులు అలాగే ఆర్జీ3 ఏరియాలోని నాయకులు డిటి రావు, అన్నరావు, ఎన్‌వి రాజు, సాంబశివరెడ్డి, కందికట్ల సమ్మయ్య, ఓదేలు, తదితర నాయకులున్నారు.



# కంటి వెలుగు స్పెషల్ డ్రై రన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో కంటి వెలుగు స్పెషల్ డ్రై రన్ కార్యక్రమాన్ని 15,20,35 వార్డులలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన తెలంగాణ ధ్యేయంగా ప్రజల ఆరోగ్యో పరిరక్షణలో భాగంగా 2018 సంవత్సరంలో కంటి వెలుగు కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికి ఉచితంగా కంటి నిర్ధారణ పరీక్షలు చేసి అవసరమైన మందులు కంటి అద్దాలను అందిస్తూ వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. రెండ విడత కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 18న ప్రారంభించుకోవడం జరిగుతుందని అన్నారు. 18 సంవత్సరాల వయసు పైబడిన వారందరకి ఉచితంగా కంటి నిర్ధారణ పరీక్షలు చేసి మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, నాయకులు ఆకునూరి బాల్‌రాజ్, అడెపు సౌజన్య, విజయ నిర్మల, దూస వినయ్ వైద్యులు బచ్చు భాను తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా... సమస్యను పరిష్కరించుకోవాలి

**- ఆర్డీఓ వినోద్‌కుమార్**

**మెట్‌పల్లిరూరల్ - ప్రభాతవార్త :** గ్రామంలో నెలకొన్న సమస్యలను సమిష్టిగా ఉంటూ సానుకూలంగా పరిష్కరించుకోవాలని ఆర్డీఓ వినోద్‌కుమార్ సూచించారు. మండలంలోని కొనరావుపేట గ్రామంలోని రోడ్డుకు ఇరువైపుల పెద్దకొమ్మలతో చెట్లు ఏపుగా పెరిగితే రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్థులు తెలపగా...మంగళవారం రోడ్లను, చెట్లను ఆర్డీఓ వినోద్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు పండించిన ధాన్యం విక్రయించి లారీలో సరఫరా చేయడానికి వేరే వాహనాల సాయంతో లారీ వద్దకు తీసుకెళ్లడానికి క్వింటాల్‌కు ఆదనంగా రూ.13ను చెల్లించాల్సి వస్తుందని ఆర్డీఓకు తెలిపారు. సమస్య ఉన్న రోడ్డులో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడంతో డ్రైనేజీ, విద్యుత్ స్థంబాల ఏర్పాటుకు ఇబ్బందులు కలుగుతున్నాయని సమస్యను ఉపసర్పంచ్ మారు జనార్ధన్‌రెడ్డి ఆర్డీఓకు వివరించారు. దీంతో ఆర్డీఓ సమస్యాత్మక రోడ్డును పరిశీలించి చెట్లు కొమ్మలు తొలగించి నిర్మాణం చేపట్టాలని సూచించారు. కొమ్మలు కొట్టిన రాకపోకలకు ఇబ్బందులు తప్పవని రైతులు తెలపగా పంచాయితీ పాలకవర్గం తీర్మాణం చేసుకుని సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సర్పంచ్ కోరపు శ్యామలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, కార్యదర్శి రాజు, పాలకవర్గం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మైనార్టీల పట్ల కేసీఆర్ సర్కార్ చిన్న చూపు

**- మైనార్టీ కార్పోరేషన్ నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం**

**- మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్**

**కరీంనగర్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీల పట్ల కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ చిన్న చూపు చూస్తుందని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆరోపించారు. మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ... తొమ్మిదేళ్ళ పాలనలో కెసిఆర్ సర్కార్ మైనార్టీలకు ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ వర్గాలకు రంజాన్ తోఫా, షాదీ ముబారక్ లాంటివి అందించి ప్రధాన సమస్యలను మరుగున పెట్టిందన్నారు. మైనార్టీల జీవనోపాధి కోసం ప్రభుత్వం ఇనేళ్ళలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీల జీవనోపాధి కోసం రుణాలు అందించాల్సిన మైనార్టీ కార్పోరేషన్‌కు సరిపడా నిధులు కేటాంచాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేద మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో బలమైన ఓటు బ్యాంక్ కలిగిన మైనార్టీలను కేవలం బిఆర్ఎస్ పార్టీ స్వార్థ రాజకీయాల కోసం వినియోగిస్తుందన్నారు. ఎన్నికల సమయంలోనే లెక్కలేనన్ని హామీలు, వాగ్దానాలను ఇచ్చి మైనార్టీల ఓట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... దేశాన్ని



దశాబ్ద కాలం పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తన స్వార్థ రాజకీయాల కోసం మైనార్టీలను మభ్యపెట్టి పబ్బం గడుపుకుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం కూడా ఆ విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. మైనార్టీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికి మైనార్టీ కార్పోరేషన్ నుండి నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ నిరసన దీక్షలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, కార్యాలయ కార్యదర్శి మాడ్గుల ప్రవీణ్‌కుమార్, మీడియా కన్వీనర్ లోకేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

**చందుర్తి, ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో మండలంలోని రామన్నపేట, తిమ్మాపూర్, ఆశిరెడ్డిపల్లి, నర్సింగాపూర్, మూడపల్లి, మర్రిగడ్డ గ్రామాలకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 3,25,300 రూపాయల చెక్కులను మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మన్ దప్పుల అశోక్‌తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నేతికుంట పద్మ 69,300లు, దుమ్మ హన్మాండ్లు 60 వేలు, తుపాకుల నాగరాజు 34 వేలు, నక్క వెంకటేష్ 34 వేలు, తుపాకుల కనకవ్వ 20 వేలు, దమ్మ రవి 20 వేలు, బత్తుల లత 20 వేలు, పుల్కం నీలమ్మ 18 వేలు, దుమ్ము ప్రమీల 18 వేలు, కొమ్మునపల్లి లక్ష్మి 18 వేలు, యండీ హసీనా 11 వేల రూపాయల చెక్కులను అందజేశారు. దరఖాస్తు చేసుకున్న అనతికాలంలోనే మంజూరు చేయించిన పెద్ద మొత్తంలో చెక్కులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రమేష్‌బాబుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిలుక అంజిబాబు, దుమ్ము ఆనందం, రాపెల్లి గంగాధర్, ఎంపిటిసి సభ్యులు దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, నాయకులు మరాఠి మల్లిక్, బైరగోని రమేష్, బొప్ప వెంకన్న, సంటి బాబురావు, నల్మాస్ వెంకట్‌రెడ్డి, పోతరాజు నగేష్, తిప్పని అజయ్, చింతం దేవయ్య, వట్టిమల్ల లక్ష్మణ్, దారం రాజు, తదితరులు పాల్గొన్నారు.



# వరల్డ్ ఎకానమిక్ ఫోరంలో మంత్రి కేటిఆర్ నిలవడం పట్ల హర్షం

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ యూత్ జిల్లా నాయకులు సిలివేరి చిరంజీవి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకానమిక్ ఫోరంలో ప్రపంచ వ్యాప్తంగా టాప్ 30 ఇన్‌ఫ్లుయెన్సర్స్ ప్రభావితం చేసే వారిలో ఒకరిగా మంత్రి కేటిఆర్ నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భారత్ నుండి ఈ లిస్టులో టాప్‌లో ఉన్న మంత్రి కేటిఆర్ తెలంగాణ రాష్ట్రానికి, భారతదేశానికే గర్వకారణమన్నారు. ఈ లిస్టులో తన అఫిషియల్, పర్సనల్ రెండు ట్విట్టర్ హ్యాండిల్స్ ఉన్న లీడర్ ప్రపంచంలో కేటిఆర్ ఒక్కరే అని పేర్కొన్నారు. ఇంతటి ఘనత ఉన్న వ్యక్తి సిరిసిల్లకు ఎమ్మెల్యేగా ఉండడం సిరిసిల్ల ప్రజల అదృష్టం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి అనేక దేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావడంలో కేటిఆర్ కీలక భూమిక పోషిస్తున్నారని వెల్లడించారు. ఈ సదస్సులో తెలంగాణకు మరో ప్రతిష్ఠాత్మక సంస్థ సి ఫోర్ ఐ ఆర్ అంతర్జాతీయ కేంద్రాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయనున్న ఒప్పందాన్ని కేటిఆర్ సమక్షంలో ఒప్పందం చేసుకోవడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా అహర్నిశలు కష్టపడుతున్న ఇలాంటి నాయకునిపై ప్రతిపక్ష నాయకులు చిల్లర, మల్లర మాటలు మాట్లాడడం సరికాదని అన్నారు. ఇవి చూసైనా బిజెపి, కాంగ్రెస్ నాయకులు బుద్ది తెచ్చుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి ఆనందం, నల్లగొండ ప్రవీణ్‌గౌడ్, కొత్తపల్లి భీమచంద్ర, విజయ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామశాఖ అధ్యక్షుడిగా గన్నేభాను



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ నామాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడుగా గన్నేభానును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న పార్టీ నూతన కమిటీల్లో భాగంగా నామాపూర్ గ్రామంలో నూతన కమిటీని నియమించామని ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా బండిపెల్లి నవీన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మెరుగు శ్రీరాంగౌడ్, కార్యదర్శులుగా కొట్టూరి నవీన్, వాతపు బాలయ్య, కోశాధికారిగా మాదాసు నరేష్, మహమ్మద్ షబ్బీర్, గుగ్గిల్ల కళ్యాణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు గ్రామ, మండల, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, ముస్తాబాద్ ఎంపీటీసీ చర్లపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు వెల్మల రాంరెడ్డి, ఉచ్చిడి బాల్‌రెడ్డి, మాదాసు అనిల్, దాకూరి మహేందర్, తాడేపు కొమురయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రంజాన్ నరేష్, పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, ప్రవీణ్‌గౌడ్, గంగాప్రసాద్, బత్తుల మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

# తపాలాశాఖ స్కీములపై అవగాహన కార్యక్రమం

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండలంలోని నామాపూర్, చిప్పలపల్లి, గోపాల్‌పల్లె గ్రామాలలో తపాలాశాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు తపాలాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కీములు వాటి వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ తపాలాశాఖలో ఉన్న స్కీములపై అవగాహన కలిగి ఉండాలని ఆ శాఖ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికే స్కీములపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తపాలాశాఖ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని ఆ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామాపూర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మహముదా బేగం, ఆవునూరు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ భరత్ కృష్ణ, గూడెం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రాజయ్య, ఏబీపీయం మల్లేశం, వెంకన్న పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



**రుద్రంగి, ప్రభాతవార్త :**
రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా రెండోసారి నియమితులైన లావుడియా శ్యాంసుందర్‌ను మండలంలోని వీరునితండా సర్పంచ్ మోహన్, గ్రామ పంచాయతీ పాలకవర్గం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా రెండవసారి నియమించినందుకు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రుద్రంగి మండల రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లావుడియా గంగాధర్, అడ్డబోర్ తండా ఉపసర్పంచ్ భూక్యా రవి, వీరునితండా వీడీసీ భీమ్యా తదితరులు పాల్గొన్నారు.

## మిడ్ మానేరును సందర్శించిన సిపిఐ ప్రతినిధి బృందం



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
అదనపు టిఎంసి కోసం తవ్వుతున్న కాల్వ నుండి తీసిన మట్టిని మిడ్ మానేరు ప్రాజెక్టు నీటిలో పోస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం గుంటి వేణు ఆధ్వర్యంలో సిపిఐ బృందం చీర్లవంచ, ఒగులాపూర్ మధ్యన ఉన్న మిడ్ మానేరు నీటిలో మట్టి పోస్తున్నారని ఆరోపణలు వచ్చిన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గుంటి వేణు మాట్లాడుతూ అదనపు టిఎంసి కోసం కాల్వ తవ్వుతున్న కాంట్రాక్టర్ మట్టిని దూరం తరలించకుండా ప్రాజెక్టు పరిధిలోని చీర్లవంచ ఒగులాపూర్ ప్రాంత పరిధిలోని నీటిలో పోయడం వల్ల ప్రాజెక్టు నీటి స్టోరేజ్ సామర్థ్యం తగ్గి ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. తెలంగాణ వర ప్రదాయనిగా ప్రభుత్వం మిడ్ మానేరును నిర్మిస్తే కాంట్రాక్టర్ మట్టిని తెచ్చి ప్రాజెక్టులో పోయడం చూస్తుంటే ప్రభుత్వం, అధికారులు పట్టనట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని అన్నారు. వెంటనే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్‌కు కలిసి ఈ సంఘటనపై వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. చర్యలు తీసుకోని పక్షంలో రైతాంగాన్ని ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ ప్రతినిధి బృందంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సోమ నాగరాజు, సిపిఐ సీనియర్ నాయకులు జంగాపల్లి లచ్చయ్య తదితరులు ఉన్నారు.

## సీతారామస్వామి రథోత్సవ నూతన కమిటీ చైర్మన్‌గా దుబ్బాక రమేష్



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో నిర్వహించబోయే శ్రీసీతారామ స్వామి రథోత్సవ నూతన కమిటీని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీతారామ రథోత్సవ నూతన కమిటీ చైర్మన్‌గా సామాజిక సేవకులు దుబ్బాక రమేష్ నియామకం అయ్యారు. ప్రతీ యేడాది అంగరంగ వైభవంగా నిర్వహించే జాతర కోసం పూర్తి కమిటీని నియమించారు. ప్రధాన కార్యదర్శిగా పర్శరాంగౌడ్, ఉపాధ్యక్షులుగా కృష్ణాకర్‌రావు, శ్రీనివాస్ యాదవ్, క్యాషియర్‌గా తిరుపతిరెడ్డి సహా పూర్తి కమిటీ నియామకం జరిగింది. ఈ నూతన కమిటీకి సర్పంచ్ మధు, ఎంపిటిసి వెంకట్రావు, ప్యాక్స్ చైర్మన్ భాస్కర్‌గౌడ్, నాయకులు, గ్రామస్తులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దుబ్బాక రమేష్ మాట్లాడుతూ సీతారామస్వామి ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు.

## విజేతలకు ప్రోత్సాహం అందించిన ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన టిపిఎల్ సీజన్ 2 క్రికెట్ క్రీడా ఉత్సవాలలో గెలుపొందిన విన్నర్ టీంకు 3 వేలు, రన్నర్‌గా నిలిచిన టీంకి 2 వేలు రూపాయలు ప్రోత్సాహకంగా ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి అందించారు. ఈ సందర్భంగా ప్రోత్సాహం అందించిన పెద్దూరు తిరుపతికి క్రికెట్ క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు కదారి నవీన్‌రెడ్డి, వార్డు సభ్యులు రెడ్డి పర్శరాములు, నులుగొండ శ్రీనివాస్, నేరెళ్ల అనిల్, క్రికెట్ క్రీడాకారులు బుర సాయి, పొన్నం సాయి, అంకారావు మహేష్, లింగం రాహుల్, రమణచారి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

**- యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్**



*మంథని రూరల్ - ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే రాష్ట్రంలోని నిరుపేదలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, యువనాయకుడు శ్రీనుబాబు ఆదేశాల మేరకు యూత్‌కాంగ్రెస్ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఏలాంటి సంక్షేమ పథకాలు అందటం లేదన్నారు. ఎన్నికల సమయంలో కెసిఆర్ చెప్పిన విధంగా పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇంత వరకు ఇవ్వలేదని, ఎస్సీలకు మూడెకరాల వ్యవసాయభూమి ఇవ్వలేదని, లక్షరూపాయల రుణమాఫీ చేయలేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరగటం లేదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఖానాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికై యూత్ కమిటి అధ్యక్షునిగా పెగడ రాజు, ఉపాధ్యక్షులుగా జంజర్ల శ్రావణ్, బాష సది, ప్రధానకార్యదర్శి పర్శవేన సంజయ్, కార్యదర్శి నారమళ్ల మహేశ్, కోశాధికారిగా శ్రీమంతుల అఖిల్, ప్రచారకార్యదర్శులుగా నారమళ్ల రాకేశ్, దొరగోర్ల సాయితేజ, సహాయకార్యదర్శిగా చంద్రగిరి సంపత్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దొరగోర్ల శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ సీమంతుల ఓదెలు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, బిసిసెల్ మండల ఉపాధ్యక్షుడు భాష అశోక్, పెద్దపల్లి జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జ్ ఆరెల్లి కిరణ్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు బ్యాట్లు పంపిణీ చేసి యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు

*మంథని - ప్రభాతవార్త*

మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి గ్రామంలో జరుగుతున్న గంగాపురి ప్రిమియర్ లీగ్ (జిపిఎల్) క్రికెట్ టోర్నమెంటులో ఆడుతున్న క్రీడాకారులకు మంగళవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ క్రికెట్ బ్యాట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, యువ నాయకుడు శ్రీనుబాబు సూచనల మేరకు తాము క్రీడాకారులను ప్రోత్సహించటానికి బ్యాట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులు మరింత ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జ్ ఆరెల్లి కిరణ్‌గౌడ్, దోరగోర్ల శ్రీనివాస్, తాటిసమ్మయ్యగౌడ్, ఎరుకుల రమేశ్‌బాబు, ఆగె రమేశ్,, ఎరుకల సంపత్, జంజర్ల శ్రవణ్, పులి వంశీ, బాణాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*మంథని - ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఈనెల 19న మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభం అవుతుందని దీనిని ప్రజలువిజయవంతం చేయాలని గద్దలపల్లి పిహెచ్‌సి వైద్యురాలు శంకరాదేవి తెలిపారు. ఉదయం 9గంటలకు ఈ కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఇదే రోజు మండలంలోని ధర్మారం గ్రామంలో, సిరిపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభం అవుతుందని వీటిని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కంటివెలుగు వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్‌కార్డును తీసుకరావాలని కోరారు.

## విద్యాభివృద్దిలో కరీంనగర్ పట్ల వివక్ష చూపుతున్న ప్రభుత్వాలు

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి**

*కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త :*



కరీంనగర్ జిల్లాలో విద్యాభివృద్ధి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం ఆరోపించారు. విద్యాహబ్ కేంద్రంగా జిల్లాను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ఆరు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నప్పటికి, ఒక్క ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను జిల్లాలో ఏర్పాటు చేస్తే ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు విద్యా అందుబాటులోకి వస్తుందన్నారు. జిల్లాలో విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోతే ఎఐఎస్ఎఫ్ అధ్వర్యంలో అందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జిల్లా మెపా ఉపాధ్యక్షులుగా బొజ్జ నర్సయ్య నియామకం

*మల్యాల, ప్రభాత వార్త:*

జగిత్యాల జిల్లా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన బొజ్జ నర్సయ్యను నియమించారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా చురుకుగా కొనసాగుతున్న బొజ్జ నర్సయ్యను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్, కార్యదర్శి పులి దేవేందర్ లు నిర్ణయం తీసుకోగా ఈ మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి సదయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.... జిల్లాలో ముదిరాజుల అభివృద్ధి కోసం రిజర్వేషన్ సాధన కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని తన నియమకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సకాలంలో సోషలో ఆడిట్ నిర్వహించి ఉపాధికూలీలకు న్యాయం చేయండి

**- నాగారం సర్పంచ్ బూడిద మల్లేశ్**

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం ద్వార గ్రామాల్లో ఆహార ఉత్పత్తుల నిల్వకోసం గోదాముల నిర్వాహణ తదితర పనులు త్వరితగతిన చేపట్టేవిధంగా సకాలంలో ఉపాధిహామి సోషల్‌ఆడిట్ నిర్వహించి ఉపాధిహామి పనులు ప్రారంభం అయ్యే ్యలా చూడాలని నాగారం గ్రామ సర్పంచ్ బూడిద మల్లేశ్ కోరారు. మంగళవారం నాగారం గ్రామపంచాయితీలో గ్రామస్థాయి ఉద్యోగులతో ఆయన ప్రభుత్వ పథకాలపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉపాధిహామి పనులపైన సోషల్‌ఆడిట్ ఆలస్యం కావటంతో అనేక పనులు పెండింగ్‌లో పడ్డాయని ఉపాధికూలీలు నష్టపోయారని ఈ సారి త్వరగా పూర్తిచేసి గ్రామాల్లో ఉపాధి పనులు జరిగే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ విస్తరణ అధికారి గ్రామంలోని రైతులకు డ్రం సీడర్ల వినియోగంపై అవగాహన కల్పించేవిధంగా చూడాలని ఆయన కోరారు. ఎస్సారెస్పీ కాలువల్లో డీసిల్టు తీసి రైతుల పోలాలకు సాగునీరు అందేవిదంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. గ్రామంలోని ప్రజారోగ్యం గురించి ఆశవర్కర్లు,, ఎఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్య్కమంలో ఏఈవో స్రవంతి, కార్యదర్శి అనిల్, వర్క్ ఇన్స్‌పెక్టర్ సదానందంతో పాటు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## తాగుడుకు బానిసై అప్పుల బాధ భరించలేక యువకుడి ఆత్మహత్య

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

మద్యానికి బానిసై చేసిన అప్పులు తీర్చలేక మడిపల్లి ప్రేమ్ కుమార్ (30) అనే యువకుడు సోమవారం తన ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు జమ్మికుంట పట్టణ సిఐ కె. రామచందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని కొత్తపల్లిలో నివాసముంటున్న మడిపల్లి ప్రేమ్ కుమార్ బండలు పరిచే పనిచేస్తూ జీవించేవాడని, ఈ క్రమంలోనే మద్యానికి బానిసై అప్పులు చేస్తూ అప్పులు తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తండ్రి సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట పట్టణ సిఐ కె. రామచందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మృతుడి మద్యానికి బానిసై పండుగ రోజు మందు తాగడానికి డబ్బులు లేక తన భార్య సంధ్యకు తెలియకుండా ఆమె సెల్ఫోన్ తీసుకు వెళ్ళి అమ్ముకుని మద్యం సేవించి ఇంటికి వచ్చాడని విషయం తెలుసుకున్న మృతుడి భార్య సెల్‌ఫోన్ అమ్మి మద్యం తాగాల్సిన అవసరం ఏమున్నదని భర్తను అడిగి నేను మా పుట్టింటికి వెళ్తున్నామని చెప్పి తన ఇద్దరు పిల్లలను తీసుకుని ఆమె పుట్టింటికి వెళ్ళినట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. ఇంత జరిగాక జీవితంపై విరక్తి చెందిన ప్రేమ్ కుమార్ తన ఇంటి ఆవరణంలోనే చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి తండ్రి పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. దిక్కుమాలిన తాగుడుకు బానిసై పచ్చని సంసారాన్ని విచ్ఛిన్నం చేసి భార్యను ఇద్దరు పిల్లలను అనాథులుగా చేసి చనిపోయిన ప్రేమ్ కుమార్ కుటుంబ పరిస్థితి దయనీయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆదర్శ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని రామన్నపల్లి గ్రామంలో ఆర్ఎంపి వైద్యునిగా సేవలందిస్తున్న గ్రామీణ వైద్యుడు బెజ్జంకి నాగరాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జమ్మికుంట ఆదర్శ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పైడిపల్లి భీమన్న ఆధ్వర్యంలో మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుని భార్య బెజ్జంకి శకుంతలకు రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భీమన్న మాట్లాడుతూ... బాధిత కుటుంబానికి ఆ భగవంతుడు మానసిక ధైర్యం అందించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి గారంపల్లి రాజేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు వేముల అశోక్, మాచినపల్లి గోపి, కోశాధికారి అప్పాల సదానందం, సభ్యులు నాగేశ్వర్ రావు, తిరుపతి, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపల్లి ఉప సర్పంచ్‌గా గుండెకారి రాము

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా గండెకారి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఎంపిడివో కల్పన సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించగా 8 మంది వార్డు సభ్యులకు గాను ఏడుగురు వార్డు సభ్యులు హాజరయ్యారు. ఉప సర్పంచ్ అభ్యర్థి మినహా ఓటింగ్‌లో ఆరుగురు వార్డు సభ్యులు పాల్గొని గుండెకారి రాము ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపిడివో కల్పన, ఎంపిఓ సతీష్ కుమార్, గ్రామ సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య, వార్డు సభ్యులు మీసాల శంకర్, ఆరెపల్లి స్వరూప, గుండెకారి సరోజన, తోర్నె సంజీవరావు, సూరం రవీందర్, శనిగరపు స్రవంతి, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# నాగోబా జాతరకు పటిష్ట ఏర్పాట్లు





**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి**

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్య దైవం నాగోబా జాతరను ఘనంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ దర్బార్ హాల్ నాగోబా జాతర ఏర్పాట్లపై ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డితో కలిసి ఆమె అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా నాగోబా దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో గోపురాల నిర్మాణ పనులను, తాగునీరు, మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లను కలెక్టర్, పీఓ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన నాగోబా దేవాలయం నిర్మాణం, కోవిడ్ వలన రెండు సంవత్సరాల అనంతరం దర్బార్‌కు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 21న రాత్రి మహా పూజ కార్యక్రమంతో జాతర ఉత్సవాలు ప్రారంభమై 24న దర్బార్, 28 వరకు జాతర కొనసాగుతుందని తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీఓ కె. వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ నాగోబా జాతర విజయవంతానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. మర్రి చెట్టు ప్రాంతం, గోవాడ, దేవాలయ ప్రాంగణ సమీపంలోని మట్టిని చదును చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరా నిరంతరం కొనసాగేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని, విద్యుత్ శాఖ అధికారులని పీఓ ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డీఓ కె. సురేష్, డీడీ దిలీప్‌కుమార్, ఆలయ ఈఓఎం రాజమౌళి, సర్పంచ్ రేణుక, ఆలయ పీఠాధిపతి వెంకటరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఓఎస్‌డీ కృష్ణయ్య, అదనపు వైద్యాధికారి కొమురం బాలు, ఏఓ రాంబాబు పాల్గొన్నారు.

# గిరి యువతకు ఉచిత శిక్షణ

**- ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి**



**ఉట్నూర్,ప్రభాతవార్త:** గ్రూప్-4, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, పోలీసు కానిస్టేబుల్, ఎస్సై పరీక్షలకై గిరి యువతకు ఉచిత భోజనం, వసతితో కూడిన శిక్షణ అందించడం జరుగుతుందని ఐటీడీఏ పీఓ కె వరుణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన అభ్యర్థులు అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా పూర్తి ప్రోత్సహం అంది స్తామని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువతీయువకులు తమ సర్టిఫికెట్లతో ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ)లో దరఖాస్తు చేసు కోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7893616392ను సంప్రదించాలని కోరారు.

# బీజేపీ నాయకులను అసభ్య పదజాలంతో దూషించడం సరికాదు

**- ఎమ్మెల్యే జోగురామన్న వెంటనే క్షమాపణ చెప్పాలి**

**- బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు**



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:** ప్రజా గోస బీజేపీ భరోసా అనే నినాదంతో గడప గడపకు బీజేపీ నేత మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ చేస్తున్న ప్రచారాన్ని తప్పుబడుతూ బారసా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగురామన్న ఎన్నికల బిచ్చగాళ్లంటూ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు మరప రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులతో కలిసి ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉట్నూర్ మండల కేంద్రంలో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జోగురామన్న బీజేపీ నేత రాథోడ్ రమేశ్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక బాధ్యత గల ప్రజాప్రతినిధి, ఎమ్మెల్యే అయి ఉండి ఎదుటి వారిని అసభ్య పదజాలంతో దూషించడం సరికాదన్నారు. వెంటనే జోగురామన్న చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆరెల్లి రాజలింగు, స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ దీపక్ సింగ్ శేకావత్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు రాథోడ్ భీంరావు, బీజేవైఎం మండల అధ్యక్షులు లహనే గిరిధర్, ప్రధాన కార్యదర్శి గెడం భారత్, శంకర్‌గూడ ఉప సర్పంచ్ సుదీర్, నాయకులు ముండే రాజేశ్వర్ పాల్గొన్నారు.

## ఆర్‌కేఎస్‌కే ఆధ్వర్యంలో
# ఆరోగ్య అవగాహన సదస్సు



**నేరడిగొండ, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నాలుగవ అంగన్‌వాడీ సెంటర్‌లో, సామాజిక ఆరోగ్య కేంద్రం (బోథ్) యువ కౌన్సిలర్ విజయలక్ష్మి ఆరోగ్య అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా కిషోర బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. వ్యక్తిగత శుభ్రత, బాలికలపై లైంగిక వేదింపులు, పోషకాహారం, మానసిక రుగ్మతులు అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిషోర బాలికలు, అంగన్‌వాడీ సెంటర్ టీచర్ భూమమ్మ,యువ కౌన్సిలర్ ఎం. విజయలక్ష్మి పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



**నేరడిగొండ, ప్రభాతవార్త:** మండలంలోని కుప్టి గ్రామంలో యాదవ సంఘం, సామాజిక కార్యకర్త కొయ్యడి గంగయ్య ఆహ్వానం మేరకు హోంయోపతి, సామాజిక సేవకులు డాక్టర్ రవికిరణ్ యాదవ్ కేసీఆర్ పార్కులో మొక్క నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. యాదవ, బీసీ సామాజిక వర్గాలు రాజకీయ, యువత విద్య వ్యవస్థలో ముందుండాలని కోరారు. ఈకార్యక్రమంలో కుమారి సర్పంచ్ రాజుయాదవ్, ఎంపీటీసీ సవిత చంద్రశేఖర్‌యాదవ్, మాజీ ఉప సర్పంచ్ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు వెంకటరమణ, వీడీసీ చైర్మన్ నవీన్‌చారి, కుమారి, తర్నం గ్రామాల యాదవులు పాల్గొన్నారు.

# పండగపూట పంచని రేషన్ బియ్యం

**పెంబి, ప్రభాతవార్త :** పెంబి మండలంలోని పసుపుల కొలాంగూడ గ్రామ ఆదివాసి గిరిజనులకు రేషన్‌బియ్యం పంపిణీ చేయకపోవడం వల్ల సంక్రాంతి పండుగను జరుపుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కొలాంగూడెంలో పసుపుల డీలర్ సస్పెండ్ కావడంతో మరో డీలర్లను నియమించకపోవడం వల్ల ప్రత్యామ్నాయంగా మరొకరి ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేయకపోవడంతో గిరిజనులు పంగుగకు పస్తులు ఉండాల్సి వచ్చిందని సీపీఎం నాయకులు అన్నారు. ఈ విషయాన్ని తహసిల్దర్ శ్రీధర్‌కు వెలియజేసి సకాలంలో రేషన్ బియ్యం పంపిణీచ ఏయలేదని, కొలాం ఆదివాసులకు వెంటనే బియ్యం పంపిణీ చేయాలని, పసుపుల రేషన్ డీలర్‌ను పర్మినెంట్‌గా నియమించాలని డిమాండ్ చేస్తూ పెంబి తహసిల్దార్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొమ్మెన సురేష్, ఖానాపూర్ ఏరియా కమిటి కార్యదర్శి డాక్టర్ తిరుపతి, గ్రామ కమిటి కార్యదర్శి కొమరం శ్రీనివాస్, కొమరం భీంరావు, ఆత్రం శేషురావులు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.



# వేముల రోహిత్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**- ఖానాపూర్ నియోజక వర్గ భీం ఆర్మీ చీఫ్ పరత్వాగ్ దత్త**



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:** వేముల రోహిత్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఖానాపూర్ నియోజక వర్గ భీం ఆర్మీ చీఫ్ పరత్వాగ్ దత్త పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేముల రోహిత్ 7వ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఖానాపూర్ నియోజక వర్గ భీం ఆర్మీ చీఫ్ దత్త మాట్లాడారు. విశ్వ విద్యాలయాలలో కులమనే గజ్జిని రూపుమాపడానికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి రోహిత్ వేముల అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు కాంబ్లే అతిశ్, ఉపాధ్యక్షులు భాస్కర్, వంచిత్ బహుజన ఆఘాడి పార్టీ మండల అధ్యక్షులు సోన్ కాంబ్లే, బాబాసాహెబ్, మాజీ ఎంపీటీసీ సత్యానంద్, దళిత సంఘం నాయకులు రాజవర్ధన్, ఆచార్య, దత్త, ఆచార్య గౌతమ్ పాల్గొన్నారు.

# భైంసాలో బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా

**- పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి**

**- బీజేపీ రాష్ట్ర నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో భైంసా మండల కేంద్రంలోని సందేశ్ కాంప్లెక్స్ వద్ద డబుల్‌బెడ్‌రూమ్ దరఖాస్తుదారులు, సొంతిళ్లులేని నిరుపేద ప్రజలతో బీజేపీ రాష్ట్ర నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బోస్లే మోహన్‌రావు పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ పోకడలతో కూడిన పరిపాలనను చూసి రాష్ట్ర ప్రజలు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. మోసపూరిత ప్రకటనలతో రెండుసార్లు గద్దెనెక్కి ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ఒక్కొక్కరి నెత్తిమీద లక్షల కొద్ది అప్పులుపెట్టి కూర్చు న్నాడని వాపోయారు. ఎన్నికల సమయంలో డబుల్ బెడ్‌రూమ్‌ల విషయం గురించి చిలుకపలుకులు పలికినట్లు మాటలు మాత్రం కోటలు దాటాయని, కానీ చేతలు మాత్రం శూన్యం అన్నారు. కేసీఆర్ ప్రజ లకు కళ్లబొల్లి మాటలు చెప్పి ఇప్పుడు పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వకుండా మొహం చాటేస్తు న్నాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన కేసీఆర్ ఎన్నికల ముందు అర్హులందరికీ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని, జాగ ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఇస్తానని 2018 ఎన్నికలలో హామీనిచ్చారన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టి 8 సంవత్సరాలు పూర్తయినప్పటికీ హామీలను గాలికి వదిలి ఇప్పుడేమో జాగ ఉన్నవారికి 3 లక్షలు ఇస్తామని కొత్త డ్రామా ఆడుతున్నారని ఎద్దేవచేశారు. అరకొరగా కట్టిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పుడే శిథిలావస్థకు చేరినాయని, అర్హులందరికీ ఎందుకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. పేదల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన స్థానిక ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి నేడు ఇదే పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించలేని చేతకాని దద్దమ్మ అని ఎద్దేవచేశారు. ఇంత వరకు సొంత జాగ ఉన్న ఏ ఒక్కరికి కూడా రూ.5 లక్షలు ఇప్పించలేని ఫేయిల్యూర్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని అభివర్ణించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ఆ పార్టీ ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఓటు అనే ఆయుధంతో గట్టిగా బుద్ధి చెప్పి పేద ప్రజల పక్షపాతి అయిన బీజేపీ పార్టీకి అధికారం కట్టబెడుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల సొంతింటి కళ నెరవేరుస్తామని అన్నారు. సొంతజాగ ఉన్న పేదలకు 5 లక్షల రూపాయలు అందజేయాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం భైంసా మండల తహసిల్దార్ వచ్చి మీ సమస్యలన్నింటిని కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామీనివ్వడంతో ధర్నాను విరమింపచేశారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## మర్డర్ మిస్టరీని చేదించిన పోలీసులు

*పెంచికల్‌పేట్,ప్రభాతవార్త :*



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలంలోని కమ్మర్‌గాంలో ఈనెల 6వ తేదీన అనుమానాస్పదంగా మృతిచెందిన మహిళ కేసు విషయంలో దర్యాప్తు జరిపిన పోలీసులు 9 మంది నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు కాగజ్‌నగర్‌రూరల్ సీఐ నాగరాజు తెలిపారు. దుర్గ దస్తూబాయి అనే మహిళను ఆస్తి కొరకు తన సొంత పెదనాన్న, అతని కొడుకు కలిసి లక్ష రూపాయల ఒప్పందం కుదుర్చుకుని సూపరి గ్యాంగ్‌తో హత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఆత్మహత్యగా సృష్టించేందుకు హత్య చేసిన అనంతరం నోటిలో పురుగుల మందును పోశారని పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా గొంతునులిమి హత్యచేసినట్లు రిపోర్ట్ రావడంతో విచారణ నిర్వహించిన తాము మృతురాలి పెదనాన్న అతని కొడుకుతో పాటు ఏడురుగు సూపరి గ్యాంగ్‌ను కలిసి 9 మందిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్,ఏఎస్సై ప్రభాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపి బూత్ కమిటి సమావేశం

*బెజ్జూర్,ప్రభాతవార్త :*



బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవారం బీజేపి మండల అధ్యక్షుడు జాడి దిగంబర్ ఆధ్వర్యంలో బూత్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో పోలింగ్ బూత్ కమిటిల జాబితాను పరిశీలించారు. గ్రామాల్లో బూత్ కమిటి సభ్యులు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మెర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శులు గురునాథం మురళీగౌడ్, బాలకృష్ణ వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, దళిత మోర్చా మండల అధ్యక్షులు శంకరయ్య, నాయకులు తిరుపతి, రామయ్య,వసీఉల్లాఖాన్, శ్యాంసుందర్, బషీర్, సత్తయ్య, రైతు బాలయ్య పాల్గొన్నారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం


*కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజా లైఫ్ కేర్ ఆసుపత్రిలో ప్రజాబంధు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 35 మందిని పరీక్షించిగా అందులో 14 మందికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఈ ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా ప్రతీ మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించచడం జరు గుతుందని కంటి శుక్లాలు ఉన్న వారు, కంటిచూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ప్రజాబంధు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

## క్వార్టర్ల కౌన్సెలింగ్

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



జిడికె 11వ గని, ఓసిపి 1 ఉద్యోగులలో ఇంత వరకు క్వార్టర్ ్స లేని ఉద్యోగులకు, ఉన్న వారికి చేంజ్ ఆఫ్ క్వార్టర్స్‌కై ఆర్జీ 2 సిఇఆర్ క్లబ్‌లో మంగళవారం క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌లో 608 క్వార్టర్లకు గాను 155 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సెలింగ్‌కు 55 మంది ఉద్యోగులు హాజరయ్యారు. అందులో 47 మంది క్వార్టర్లను తీసుకున్నారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, టిబిజికెఎస్ జిఎం కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఇఇ సివిల్ ప్రతాప గిరి, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్ తదితరులున్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్, కెజివిల్స్ ట్రాక్టర్ పట్టుకున్న ఆర్డీఒ

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*

మండలంలోని రంగరావుపేట శివారులో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్, విట్టంపేట గ్రామ పరిధిలో బిటి రోడ్డుపై నడుపుతున్న కెజి వీల్స్ ట్రాక్టర్‌లను ఆర్డీఒ వినోద్‌కుమార్‌లను మంగళవారం పట్టుకుని ఆర్ఐ ఉమేష్‌కు అప్పగించారు. ఇసుక ట్రాక్టర్‌ను మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంకు తరలించారు. కెజివిల్స్ ట్రాక్టర్‌ను రోడ్డు పక్కన ఉంచి తాళంచెవిలు తీసుకోవడం జరిగిందని ఆర్ఐ తెలిపారు. ఇదిలా ఉంటే...అల్లూరి సీతారామరాజు తండా గ్రామ శివారులో గల ఒర్రె నుండి ప్రతి రోజు అక్రమ ఇసుక దర్జాగా పలువురు నాయకులు విక్రయిస్తేనే ఇసుక అక్రమ రవాణా భయం లేకుండా యథేచ్ఛగా చేస్తున్నటు ్ల సమాచారం.



## నాయిబ్రహ్మణ సేవా సహకారం సంఘ అధ్యక్షుడిగా సత్యనారాయణ

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*

మెట్‌పల్లి నాయిబ్రహ్మణ సేవా సంఘ ఎన్నికలు మంగళవారం ఏకగ్రీంగా జరిగాయి. కాగా సంఘ అధ్యక్షుడిగా చిట్యాల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా సమ్మెట రాజేష్, కోశాధికారిగా శంకర్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పగడాల శేఖర్, నడికుడ దశానందం, మద్దూరి బాలగంగాధర్, రాచకొండ లక్ష్మణ్, కొల్లపు శ్రావన్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల అందజేత

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

మండలంలోని ముత్యంపేట బిజెపి గ్రామశాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాగా మొదటి బహుమతి రూ.1వెయ్యి మండలోజి పద్మకు, రెండవ బహుమతి గొడిసెల శ్వేతకి రూ.750, మూడవ బహుమతి శ్రీరాముల ద్వైతకు రూ.500లు నగదును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రపు రాజగౌడ్, గాండ్ల శంకర్, మండలోజి విజయ్‌కుమార్, డా.శ్రీనివాస్, గొడిసెల నర్సయ్య, రాకేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పరీక్ష, సైన్స్ ఫెయిర్ గోడ పత్రిక ఆవిష్కరణ

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 23న నిర్వహించనున్న సైన్స్ ఫెయిర్, ఎగ్జిబిషన్, ఎసిసి విద్యార్థుల టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన గోడపత్రికను స్థానిక ఆర్డీఒ వినోద్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. కళాశాల, పాఠశాలలోని విద్యార్థుల్లోని శాస్త్రీయ, సృజనాత్మక నైపుణ్యతనలను వెలికి తీయుటకు దోహదపడే విధంగా సైన్స్ ఫెయిర్, ఎగ్జిబిషన్‌కు తలపెట్టినట్లు తెలిపారు. అలాగే మండలంలోని ఎస్‌సిసి విద్యార్థులకు ప్రతిభ పరీక్షను ఈనెల 23న సోమవారం ఉదయం 9గం.లకు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఇలాంటి శాస్త్రీయ ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆలోచనాశక్తి, శాస్త్రీయ భావాలు పెంపొందించుటకు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు గంగాధర్, జగపతి, నర్సయ్య, ప్రతిభ, ఝాన్సీ, నవీన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**- ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

నస్పూర్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే దేశానికే ఆదర్శమని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మంగళవారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11,22 వార్డులలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసు ప్రసక్తే లేదన్నారు. అనంతరం 22వ వార్డు పరిధిలోని న్యూ రెడ్డి కాలనీలో 14 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న డ్రైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం సిసిసి కార్నర్ వద్ద జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ ఛైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మేరుగు పవన్ కుమార్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, కేడిక ప్రకాష్ రెడ్డి, బేర సత్యనారాయణ, మర్రి రాజమౌళి, అన్నపూర్ణ, నాయకులు అహ్మద్, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, మల్లెత్తుల రాజేంద్రపాణి, చెల్ల విక్రమ్, భీమయ్య, మేడం తిరుపతి, కమలాకర్ రావు, తిప్పని రామన్న, బొకం నగేష్, సమ్మయ్య, పెంచాల వేణు తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల వార్త

## పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

నస్పూర్, ప్రభాతవార్త



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపల్లి పుష్కర ఘాట్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ ఛైర్మన్ తోట శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ఉపాధ్యక్షుడు దెబ్బటి రామన్న, పిఎసిఎస్ ఛైర్మన్ సందెల వెంకటేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండలంలోని రేండ్లగూడ హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద కారు, బైక్ ఢీకొన్న సంఘటనలో గాయపడిన అల్లం మల్లయ్య కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని అదనపు ఎస్సై తానాజి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం నాడు అల్లం మల్లయ్య తన బైక్‌లో పెట్రోల్ కోసం బంక్‌కు వెళ్తుండగా కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేత

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



న్యూ తిమ్మాపూర్‌లో మంచినీటి కొరత సమస్య వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, బోర్లు వేసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానికులు మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, 10వ వార్డు కౌన్సిలర్ పనస రాజు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుగోస దీక్ష చేపట్టిన బీజేపీ జిల్లా అధ్యక్షులు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీలో ఊత్కూర్ చౌరస్తా వద్ద బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ రావు రైతుగోస దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రఘునాథ రావు మాట్లాడుతూ దండేపల్లి మండలం గూడెంలో పలిగిన లిఫ్ట్ పైప్ లైన్‌ను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసి, వెంటనే నీటిని విడుదల చేయాలని, కడెం కాలువ ద్వారా దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల్లోని చివరి ఆయకట్టు అయిన ముప్పై వేల ఎకరాల సాగు భూమికి నీటి అందించి రైతులను ఆదుకోవాలని, గూడెం ఎత్తిపోతల పథకం పదే పదే చెడిపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అనంతరం ఊత్కూర్ చౌరస్తా నుండి ఇరిగేషన్ కార్యాలయం వరకు వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ బిజెపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కబడ్డీ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన జడ్పీ వైస్ చైర్మన్

పెంచికల్‌పేట్,ప్రభాతవార్త :



పెంచికల్‌పేట్ మండలంలోని చేడ్వాయి గ్రామంలో కోనేరుయువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ కార్యక్రమానికి వైస్ జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత శ్రీనివాస్, సంజీవ్, దేవాజి, నాయకులు సత్తన్న, బాబు, నిర్వాహకులు మోయిన్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన క్యాలెండర్ల ఆవిష్కరణ

జైనూర్,ప్రభాతవార్త :



తెలంగాణ గిరిజన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సంఘం సభ్యులతో కలిసి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గిరిజన సంఘం గిరిజనుల హక్కుల సాధనకు ఎనలేని కృషి చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కోట శ్రీనివాస్, ఈఓ శ్రీనివాస్, సార్మేడి జుగ్నాక దేవురావు, సర్పంచ్‌లు మడావి భీంరావు, మెస్రం పార్వతి లక్ష్మణ్, శ్యాంరావు, టీపీలు ఆత్మారాం, తదితరులు పాల్గొన్నారు.

## మూడవ సెమిస్టర్ పరీక్ష వాయిదా

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని 18వ తేదీ బుధవారం జరగాల్సిన డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షను కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి పి.మల్లారెడ్డి, అదనపు నియంత్రణ అధికారి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపినట్లు రెబ్బెన ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యం.ఎ జాకీర్ ఉస్మాని మంగళవారం తెలిపారు. తిరిగి ఈ వాయిదా పడ్డ పరీక్షను ఫిబ్రవరి 8వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, మిగితా పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయని విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని వారు పేర్కొన్నారు.

## కంటి వెలుగు పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభుత్వవిప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



కంటి వెలుగు పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపునిచ్చారు. కంటి పరీక్షల కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 19వ తేదీ నుండి నియోజకవర్గంలో కంటి పరీక్షలు ప్రారంభం కానున్నట్లు బాల్క సుమన్ తెలిపారు. దృష్టి లోపాలను నివారించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం కోసం చెన్నూర్ నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో నిర్వహించే 11 పరీక్షా శిబిరాల వివరాలను వెల్లడించారు.

## పర్యావరణాన్ని పరిరక్షించేందుకుఅందరూ తోడ్పడాలి

జన్నారం, ప్రభాతవార్త

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ తోడ్పడాలని లయన్స్ క్లబ్ ఈ వేస్ట్ ప్రోగ్రాం డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేస్ట్ ప్రోగ్రాం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్‌గా లయన్స్ క్లబ్ గవర్నర్ రిక్కల నారాయణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఈ వేస్ట్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్యాల బాబుకు తన వద్ద నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులను శ్రీకాంత్ రెడ్డికి అందజేసి పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, అలాగే ఎవరి వద్దనైనా నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ తదితర వస్తువులను పర్యావరణ పరిరక్షణలో మీవంతు బాధ్యతగా తనకు అందజేయవచ్చని ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్యాల బాబు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో 19 నుంచి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

**- 18న ఉదయం 8.30 గంటకల్లా అధికారులు కేంద్రాల్లో ఉండాలి**
**- కంట్రోల్ రూమ్ నుంచి లైవ్ లొకేషన్, ప్రతీరోజు 5 విడతులగా రిపోర్టు పంపాలి**
**- జిల్లా కలెక్టర్ ముషారఫ్‌ఫారూఖీ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలలో ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకునేలా అన్ని వసతులు కల్పించాలని జిల్లా పాలనాధికారి అన్నారు. మంగళవారం రోజు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో ప్రత్యేకాధికారులు, తహసిల్దార్లు, ఎంపిడివోలు కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18వ తేదిన ఖమ్మం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి కంటి వెలుగు శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, ఈనెల 19వ తేదిన జిల్లాలో ఉదయం 9 గంటలకు కంటి వెలుగు శిబిరాలను ప్రారంభిస్తారని, 18వ తేదిన సంబంధిత అధికారులు కేటాయించిన గ్రామాల్లో ఉదయం 8 గంటలకల్లా చేరుకోవాలని అన్నారు. కంటి వెలుగు టీమ్‌లో ఒక మెడికల్ ఆఫీసర్, ఒక ఆప్టోమెట్రిస్ట్, ఒక మెడికల్ సూపర్‌వైజర్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్స్, ఇద్దరు ఆశా సిబ్బంది, ఇద్దరు ఏఎన్ఎంలు ఉంటారని, మండల హెడ్‌క్వార్టర్‌లోనే టీమ్ మెంబర్స్ రాత్రి బస చేస్తారని, రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 30 వేల రీడింగ్ గ్లాసెస్ జిల్లాకు చేరుకున్నాయని, వీటిలో 75 శాతం ఆరోగ్య కేంద్రాలకు తరలించడం జరిగిందని, ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని వసతులు ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో రద్దీ లేకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాస్థాయి అధికారులందరినీ కంటి వెలుగులో భాగస్వామ్యం చేయాలన్నారు. స్పెషల్ ఆఫీసర్స్, క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని, కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌లు కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారన్నారు. కంటి వెలుగుకు వచ్చే ప్రజలందరూ తమవెంట ఆధార్‌కార్డు తీసుకుని రావాలని, ఈ కార్యక్రమం సాఫీగా జరిగేందుకు కలెక్టర్ కార్యాలయంలో 18004255566 నెంబర్ ద్వారా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జిల్లాలో ప్రతీ ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరూ కూడా కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని, కంటి జబ్బులను దూరం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, రెవెన్యూ అదనపు కలెక్టర్‌లు చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 8.45 వరకు బృందాలు క్యాంపు లొకేషన్‌కు చేరుకోవాలని మంత్రి స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్య కర్తలు, ఆర్‌ఎంపిలు, విఏఓలను భాగస్వామ్యం చేయాలని మంత్రి సూచించారు. ప్రతీ వైద్య బృందానికి క్యాంపు నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రిని,మందులు, కళ్లద్దాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న ఎంపిడివోలు, ఎంపిఓ, తహసిల్దార్లు



కలెక్టర్ రాంబాబు, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్‌రాజ్, ప్రత్యేకాధికారులు, వైద్యాధికారులు, తహసిల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు. వెలుగు క్యాంపుల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, దీనిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పోలీసు శాఖ తరపున తగిన భద్రత కల్పించాలని మంత్రి తెలిపారు. జనవరి 18న ఖమ్మంలో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, జిల్లాలో జనవరి 19న ఉదయం 9 గంటలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, జెడ్పి చైర్మెన్‌లు, ఎంపిటిసి, సర్పంచ్‌లు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. జిల్లాలో కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌వో వాట్సప్ ద్వారా ప్రతీ బృంధం సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేయాలని, జిల్లాలోని అన్ని వైద్య బృందాలు నైట్‌హాల్ట్ చేసేలా మండల ప్రత్యేకాధికారులు ప్రతీరోజు వారి పరిధిలో గల క్యాంపులను తనిఖీ చేయాలని సూచించారు. డిఎంఅండ్‌హెచ్‌వో, ప్రోగ్రాం అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ క్యాంపుల నిర్వహణను తనిఖీ చేయాలని సూచించారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ ప్రజా శిక్షద్దంగా క్యాంపులో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించుకునేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. గతంలో కంటి బృంధాల సంఖ్యను రెట్టింపు చేసినందుకు అధికంగా ప్రజలకు కంటి వెలుగు క్యాంపులు అందుబాటులో వచ్చేవిధంగా అధికారులు పనిచేయాలన్నారు. జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ మాట్లాడుతూ కంటి వెలుగు క్యాంపుల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 8 గంటల వరకు తప్పనిసరిగా కంటి వెలుగు బృంధం సభ్యులు క్యాంపు ప్రదేశానికి చేరుకోవాలని సూచించారు. 30 వేల కళ్లద్దాలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, డిఎస్పీ జీవన్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ధన్‌రాజ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత, మున్సిపల్ కమీషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## పలు అభివృద్ది పనులకు మంత్రి భూమిపూజ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని చింనోలి బి ప్రాంతం సమీపంలో గల దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం), ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు మంగళవారం రోజు రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అభివృద్ధి, మరమ్మత్తు పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో చింనోలి ఎంపిటిసి, సర్పంచ్, ఈఈ, ఈడబ్ల్యుఐడిసి, ప్రాంగణం జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, ప్రాంగణం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య అలవాట్లు,జబ్బులపై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఆరోగ్య అలవాట్లు, జబ్బులపైన ఆరోగ్య అధికారిని పద్మ మంగళవారం సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 కృషి భవన్‌లో మొదటి బదిలీ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. డివిజన్ ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ పద్మ మాట్లాడుతూ మధుమేహం, బిపి ఉన్న వారు టైం ప్రకారం భోజనం చేస్తూ, టైం ప్రకారం నిద్రపోవాలని, మందులు వాడాలని, వ్యాయామం చేయాలని సూచిస్తూ మద్యం తీసుకోవద్దని అన్నారు. పొగాకు తినడం, తాగడం లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఎదురైతే వెంటనే సమీపంలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన కమీషనర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 19న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి రామగుండం కార్పొరేషన్ 42వ డివిజన్ కళ్యాణ్‌నగర్‌లోని రాజస్థాన్ భవన్‌లో చేపట్టిన ఏర్పాట్లను రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ బి.సుమన్ రావు మంగళవారం పరిశీలించారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ చేతుల మీదుగా రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ఇక్కడి నుంచే ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కంటి సమస్యలతో బాధ పడుతున్న వారు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, అడ్డగుంటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మణికేశ్వర్ రెడ్డి, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

## గాయపడ్డ కార్మికున్ని పరామర్శించిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3లో డంపర్ ఆపరేటర్‌గా కొనసాగుతున్న చిట్టంపల్లి ప్రకాష్ డంపర్ ప్రమాదంలో గాయపడి, గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు మంగళవారం ప్రకాష్‌ను ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రకాష్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట నాయకులు ధర్మపురి, వికాస్ కుమార్, ఇ.క్రిష్ణ, మార్కండేయ, ఆంజనేయులు తదితరులున్నారు.



## ఎస్‌సిసిడబ్ల్యూయు 7వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 29న కొత్తగూడెంలో జరుగనున్న ఎస్‌సిసిడబ్ల్యూయు 7వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మహాసభలకు సంబంధించి వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గత రెండు దశాబ్దాలుగా సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల హక్కుల సాధనకై ఐఎఫ్‌టియు నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు. గత 2008 నుంచి చేసిన పోరాటాలను, అనుభవాలను సమీక్షించుకొని, భవిష్యత్ పోరాట కర్తవ్యాలను రూపొందించుకునేందుకు ఈ మహాసభలను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు మహాసభల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు డి.బ్రహ్మనందం, ఎ.వెంకన్న, తోకల రమేష్, ఈ.నరేష్, బి.అశోక్, కోండ్ర మొగిలి, కొయ్యడ శంకర్, మాట్ల సమ్మయ్య, సుద్దాల మనోజ్ తదితరులున్నారు.

# కంటి వెలుగుతో ప్రజల్లో వెలుగు దీవ్వెలు కనిపించాలి

- కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పని చేయాలి
- జిల్లాలో 26 బృందాలతో కంటి వెలుగు ప్రారంభం
- ఈ నెల 19న కంటి వెలుగు కార్యక్రమం
- కంటి వెలుగు డ్రైరన్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు ప్రజల్లో వెలుగు దీవ్వెలు కనిపించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం డ్రైరన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నుంచి ప్రారంభం అయ్యే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. 19న ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా 24 బృందాలతో ప్రజల్లోకి తీసుకువెళ్లుతున్నామన్నారు. ఎక్కడ లేని విధంగా కేవలం తెలంగాణలో ప్రభుత్వం నిరుపేదలకు ఉపయోగపడేలా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అన్ని గ్రామ పంచాయతీల్లో షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. క్యాంపుకు వచ్చే లబ్ధిదారులు ఆధార్‌కార్డు వెంట తీసుకరావాలని, వారి వివరాలను పూర్తిగా ఆన్‌లైన్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అద్దాలు అవసరమున్న వారికి వెంటనే అందజేస్తారని, ఆపరేషన్ చేసిన తర్వాత ఇచ్చే అద్దాలను నేరుగా ఇంటికి తీసువస్తారని అన్నారు. క్యాంపుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వారి కోసం కుర్చీలు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్యాంపు గ్రామపంచాయతీల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు.



**గ్రామ పంచాయతీ సిబ్బందికి అభినందన..:** కోనరావుపేట గ్రామ పంచాయతీ కార్మికులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అభినందించారు. గ్రామ పంచాయతీ యార్డు ద్వారా తయారు చేసే సేంద్రియ ఎరువును రైతులకు విక్రయించడం అభినందనీయమన్నారు. కంపోస్టు యార్డు ద్వారా రైతుల వేసిన పంటలకు అధిక దిగుబడులు రావడంతో పాటు పంచాయతీకి ఆదాయం వస్తుందన్నారు. సేంద్రియ ఎరువుల తయారీ అన్ని గ్రామ పంచాయతీల్లో చేపట్టాలన్నారు. అనంతరం సేంద్రియ బ్యాగ్‌ను రైతుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుమన్‌మోహన్‌రావు, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో నరేందర్‌లతో పాటు సర్పంచ్ రేఖ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ చారి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్ తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు న్యాయమూర్తికి స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారికి అభిషేకాలను, అర్చనలను నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రఘు, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి, స్వామి, స్థానాచార్యులు కపిందర్, ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు లింగాగౌడ్, మల్యాల ఎస్ఐ చిరంజీవి, ఏఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలి

- సింగరేణి డైరెక్టర్ ఇఅండ్ఎం డి.సత్యనారాయణ రావు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి భూగర్భ గనుల్లో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని సంస్థ డైరెక్టర్ ఇఅండ్ఎం డి.సత్యనారాయణ రావు సూచించారు. ఈ మేరకు ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిని ఆయన మంగళవారం సందర్శించారు. గనిలోని పని స్థలాల గురించి, చేపట్టిన ప్రణాళికల గురించి మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ కోసం తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తగు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం గని వద్ద మ్యాన్ రైడింగ్ సిస్టం, బెల్ట్ కన్వేయర్, యంత్రాల పని తీరును పరిశీలించారు. ఆయన వెంట ఆర్జీ 1 జీఎం కల్వల నారాయణ, గని గ్రూప్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ వి.రామ్మూర్తి, గ్రూప్ ఇంజనీర్ బి.రాందాస్, ఫిట్ ఇంజనీర్ రాజబాబు తదితరులున్నారు.

### జనవరి 31లోపు గ్రూప్స్ శిక్షణ కోసం

## దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో గ్రూప్ శిక్షణ కోసం ఆసక్తి గల ఎస్సీ అభ్యర్థులు జనవరి 17 నుంచి 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రూప్ 2, 3, 4 నోటిఫికేషన్లు విడుదల చేసిన నేపథ్యంలో షెడ్యూల్ కులాల నిరుద్యోగుల కోసం మూడు నెలల పాటు ప్రత్యేక ఫౌండేషన్ కోర్సు నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల ఎస్సీ అభ్యర్థులు టిఎస్ స్టడీ సర్కిల్ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో జనవరి 31లోపు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. గ్రూప్స్ ప్రత్యేక ఫౌండేషన్ కోర్సు శిక్షణ కోసం అభ్యర్థులు డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 3లక్షలు మించకూడదని, 15 జనవరి 2022 తరువాత తీసిన ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని, గతంలో జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఐదు నెలల ఫౌండేషన్ కోర్సులో హైదరాబాద్‌లో సివిల్ సర్వీసెస్ కోచింగ్ తీసుకున్న వారు అనర్హులని తెలిపారు. డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులకు ప్రవేశం ఉంటుందని, మొత్తం 100 సీట్లలో 33.3శాతం మహిళలకు, 5శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ కేటాయించినట్లు, ఇతర వివరాల కోసం 9704011827, 9908261045కి సంప్రదించాలని తెలిపారు.

### 14 మంది ట్రాన్స్ జెండర్లకు

## ఐడి కార్డుల పంపిణీ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న అర్హులైన 14 మంది ట్రాన్స్ జెండర్లకు సర్టిఫికేట్లు, ఐడి కార్డులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ పంపిణీ చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణతో కలిసి 14 మంది ట్రాన్స్ జెండర్లకు సర్టిఫికేట్లను, ఐడి కార్డులను పంపిణీ చేశారు. జిల్లాలో గల ట్రాన్స్ జెండర్ల కోసం కోసం ఏర్పాటు చేసిన నేషనల్ పోర్టల్ ఫర్ ట్రాన్స్ జెండర్స్ ద్వారా ఇప్పటి వరకు 19 మంది దరఖాస్తు చేసుకోగా, వీరందరిని సిడిపిఓలు, జిల్లా సంక్షేమాధికారి ద్వారా పరిశీలించిన తరువాత అర్హత కలిగిన 14 మందిని గుర్తించి సర్టిఫికేట్లను, ఐడి కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, సంబంధిత అధికారులు, ట్రాన్స్ జెండర్‌లు తదితరులున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్

**చందుర్తి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో బుధవారం ప్రారంభం కానున్న కంటి వెలుగు శిబిరాన్ని (డ్రై రన్)ను అడిషనల్ కలెక్టర్ సత్య ప్రసాద్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చందుర్తి రైతు వేదిక కేంద్రంలో ఏర్పాటు చేసిన డ్రై రన్ కౌంటర్లను పరిశీలించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు శిబిరంలో సేవలందించాలన్నారు. శిబిరానికి వచ్చేవారు తప్పకుండా ఆధార్ కార్డు, ఫోన్ నెంబరుతో రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మజీద్, ఎంపిడివో రవీందర్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ఆర్ఐ రవి, ఎంపివో ప్రదీప్, నాయకులు సిరికొండ శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మన ఊరు - మనబడి పనులను వెంటనే పూర్తి చేయాలి

- కంటి వెలుగు శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాలి
- అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్

**కరీంనగర్, ప్రభాతవార్త:** మన ఊరు - మనబడి ద్వారా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లాలోని శంకరపట్నం మండలం మెట్టుపల్లి, శంకరపట్నం గ్రామాల్లో మన ఊరు - మన బడి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా గరీమా ఆగర్వాల్ మాట్లాడుతూ... మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ నెల 19 నుండి నిర్వహిస్తున్న కంటి వెలుగు క్యాంపులను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపిడివో బషీర్, మెడికల్ అధికారి, రెవెన్యూ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



